జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION
నిజామాబాద్ | శుక్రవారం 14 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 193 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి
Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967







## కన్నుల పండుగగా తిరంగా ర్యాలీ

### ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న శుభ సందర్భంలో, 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ ప్రజల్లో దేశ భక్తిని, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశభక్తి స్ఫూర్తితో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నాయకత్వంలో గాంధీ గంజ్ నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా జె పి ఎన్ రోడ్, సుభాష్ రోడ్డు, తిలక్ రోడ్డు, సిరిసిల్ల రోడ్డు, స్టేషన్ రోడ్డు, కమాన్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. త్రివర్ణ పతాక రెపరెపల మధ్య దేశభక్తి చాటే ఈ మహా ర్యాలీ నిజాంసాగర్ చౌరస్తా లో జాతీయ గీతం జనగణ మన ఆలాపన తో ముగిసింది. ఈ ర్యాలీలో పట్టణంలోని వ్యాపారస్తులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గూడెం గ్రామ సభలో అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామ సభలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై - మిగతా2లో

## అంబులెన్సులోనే ఆడ శిశువుకు జన్మ

**గాంధారి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి )** 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి గర్భిణికి అంబులెన్సులోనే ప్రసవం చేశారు. గాంధారి మండలం గుజ్జుల్ గ్రామానికి చెందిన బాధావత్ రేఖకు గురువారం ఉదయం 7.30 గంటలకు ప్రసవ వేదనలు ప్రారంభమయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 సిబ్బంది సురేష్, ప్రకాష్‌గౌడ్ గ్రామానికి చేరుకుని రేఖను అంబులెన్సులో గాంధారి ఆస్పత్రికి తరలిస్తున్నారు. మార్గమధ్యంలోని గురుకుల పాఠశాల సమీపంలో ఆమెకు నొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్సులోనే సాధారణ ప్రసవం నిర్వహించారు. రేఖ ఆడ శిశువుకు జన్మనిచ్చింది.అనంతరం తల్లీబిడ్డకు ప్రాథమిక వైద్యం అందించి గాంధారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రేఖకు ఇది రెండో కాన్పు కాగా, మొదటి కాన్పులో బాబు, రెండో కాన్పులో ఆడ శిశువు జన్మించింది. సకాలంలో స్పందించి తల్లీబిడ్డలను సురక్షితంగా ఆస్పత్రికి చేర్చిన 108 సిబ్బంది సురేష్, ప్రకాష్‌గౌడ్‌కు రేఖ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## బాన్సువాడ అభివృద్ధికి శ్రీకారం

### ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)**

బాన్సువాడ నియోజకవర్గం,వర్ని మండలంలోని జాకోర, శంకోరా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై తన చేతులమీదుగా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డిఓ విజయకుమారి వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు. జాకోర గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించారు.జాకోర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయం మరియు ప్రహరీ గోడను ప్రారంభించారు.శంకోర గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

## జాతీయ రహదారిపై వరద కాలువలో ఐచర్ వాహనం బోల్తా





**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 13**

బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కు చెందిన వరద కాలువ బ్రిడ్జి పైనుండి ఐచర్ వాహనం బోల్తా పడింది. ఆదిలాబాద్ పాసింగ్ తో కల వాహనం నిర్మల్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఇద్దరు మరణించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వాహనం పూర్తిగా పెద్ద కాలువలో పడిపోవడంతో అందులో ఎంతమంది ఉన్నారు.ఎందరు చనిపోయారు అనేది తెలియడం లేదు.బాల్కొండ, ముప్కాల్ పోలీసులు,ఫైర్ సిబ్బంది, జాతీయ రహదారికి ఇబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.ఐచర్ వాహనాన్ని బయటకు తీసే వరకు పూర్తి వివరాలు తెలియవని పోలీసులు చెప్పారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**మెండోరా, (ప్రజా జ్యోతి) ఆగస్టు 13** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా ఈ నెల 7వ తేదీన పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా నేడు మెండోరా మండల తహసీల్దార్ ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి గారికి యూఎస్పీసీ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా యూఎస్పీసీ నాయకులు ఓ.రమేష్ మాట్లాడుతూ పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు గడిచినా నూతన పీఆర్సీని అమలు చేయడం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదన్నారు.హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలని, అశాస్త్రీయంగా ఉన్న 25 జీవోను సవరించాలని, పర్యవేక్షక పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ,మోడల్ స్కూల్,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో ఈ నెల 21వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29వ తేదీనహైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తామని, అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని యూఎస్పీసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు ఈ. ప్రభాకర్,యు. రమేష్,ఎస్. మోహన్, రాజేందర్, రాజేశ్వర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకుల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తా: పవన్ కుమార్





**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 13** ఇందల్వాయి మండల కేంద్రంలోని సంస్థాన్ సిర్నాపల్లి గ్రామాన్ని పర్యాటక అధికారి పవన్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యాటకుల కోసం ఉన్న సౌకర్యాలు, గ్రామంలోని సమస్యలను ఆయన పరిశీలించారు. గ్రామ సర్పంచ్ అనిత సాయి కృష్ణ మాట్లాడుతూ సిర్నాపల్లి గ్రామానికి పర్యాటకులు వచ్చి వెళ్తున్నప్పటికీ వారికి అవసరమైన మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని పర్యాటక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. పర్యాటకుల సౌకర్యార్థం అవసరమైన వసతులు కల్పించడంతో పాటు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ వివరించిన సమస్యలపై పర్యాటక అధికారి పవన్ కుమార్ స్పందిస్తూ సిర్నాపల్లిలోని సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పర్యాటకుల సంఖ్య మరింత పెరిగేలా గ్రామంలో అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యాటక ప్రాంతంగా సిర్నాపల్లి అభివృద్ధి చెందేందుకు అధికారుల సహకారం అందించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ విడిసి సభ్యులు. ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నోట్ బుక్స్ అందజేత



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 13** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద పిల్లల కోసం ఉచితంగా నోట్ బుక్స్ ని పంపించడం జరిగినది.అందులో భాగంగా నేడు వీటిని కళాశాల ప్రిన్సిపాల్ రసీదుద్దీన్ అస్లాం మరియు లైబ్రేరియన్ అబ్దుల్ నబ,విద్యార్థిని, విద్యార్థులకు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గంగారాం,అబ్రర్, మురళి, శ్రీనివాస్, సాయి ప్రసాద్,బి. సంతోష్,డి.సంతోష్,అనూష, యశస్విని, నీకత్ఉన్నిసా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# దీర్ఘకాలిక సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి.



**ముప్కాల్, (ప్రజాజోతి), ఆగస్టు 13** రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం ముప్కాల్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.పాఠశాలల్లో సౌకర్యాల కొరత, ఉపాధ్యాయుల బదిలీలు, పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు, వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తప్పనిసరి అని అన్నారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఓ.రమేష్, ఏ.రఘు, దేవసాయం, సాయిలు, విశాల్, గంగాధర్, సాయన్న తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంతో అనారోగ్య సమస్యలు

సర్పంచ్ గంగమని గంగారాం



**ఇందల్వాయి:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగమని గంగారాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామసభలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండి, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అనంతరం ఉపసర్పంచ్ శ్రీను మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా ప్లాస్టిక్‌ను వినియోగిస్తే గ్రామ నిబంధనల ప్రకారం తగిన చర్యలు, శిక్షలు విధిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు, దాని కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టి పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు అధికారులకు, గ్రామపంచాయతీకి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ భరత్ వార్డ్ నెంబర్లు కన్నయ్య ఈశ్వర్ తుమ్మల నరసయ్య వి డి సి చైర్మన్ రియాజ్ వి డి సి సభ్యులు వీరయ్య తుమ్మల నరేష్ కమ్మరి గంగారం కెపి. ఆశ వర్కర్లు అంగన్వాడి మేడం పాల్గొన్నారు

# రిటైర్డ్ ఉపాధ్యాయులు, సేవామూర్తి నునుగొండ అంజయ్య గారి మరణం ముప్కాల్ కు తీరని లోటు.



**ముప్కాల్, (ప్రజాజోతి), ఆగస్టు 13** ముప్కాల్ మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ నునుగొండ అంజయ్య గారు నిన్న రాత్రి స్వర్గస్తులయ్యారు. ఆయన మరణ వార్త తెలియగానే మండలంలో విషాదం నెలకొంది. సంతాపంగా అన్ని విద్యా సంస్థలు బంద్ చేయడం విశేషం.అంజయ్య సార్ కేవలం ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా, ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచారు. దేవదయ మినీ ఫంక్షన్ హాల్ ద్వారా పేదలకు తక్కువ ఖర్చుతో సహాయం అందించారు.ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ గా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిద్దారు. విద్యార్థులతో కలిసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. వారి సేవాభావం, దాతృత్వం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచింది. అంజయ్య సార్ మరణం విద్యా, క్రీడా రంగాలకు పెద్ద లోటు.

# శ్రీ రంగనాథ స్వామి ఆలయమును పరిశీలించిన అధికారులు



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 13** శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం వద్ద నిర్మించిన టాయిలెట్స్ రూములను పరిశీలించడానికి బిఎఫ్ఓ చంద్రశేఖర్ మరియు ఎఫ్ఆర్ఓ అరుణ్ కుమార్ డిప్యూటీ ఫర్ఓ రణవీర్,ఫారెస్ట్ ఆఫీసర్ గంగాధర్ పరిశీలించడం జరిగింది.పరిశీలన పూర్తయిన అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకున్నారు. వారిని గౌరవప్రదంగా స్థానిక సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ద్యాగ నర్సారెడ్డి వారిని శాలువాతో సన్మానించడం జరిగింది.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి యు ఎస్ పి ఎస్



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 13** రాష్ట్ర ప్రభుత్వం విద్య,ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం బాల్కొండ తహసిల్దార్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు.ఇందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. పిఆర్సి వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, కేజీబీవీ గురుకుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఈ నెల 21న జిల్లా కేంద్రంలో ధర్నాలు, 29న రాష్ట్ర రాజధానిలో వేలాది మంది ఉపాధ్యాయులతో భారీ నిరసన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఓ.రమేష్,ఓడ్నాల శ్రీనివాస్,బోయిడ నరసయ్య,కే. చంద్రశేఖర్,పబ్బ. శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచ అవయవ దాన దినోత్సవం విద్య వికాస్ కాలేజీలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు..




**ప్రజాజ్యోతి బోధన్ ఆగస్టు 13...** బోధన పట్టణంలోని విద్యా వికాస్ కాలేజీలో ప్రపంచ అవయవదాన దినోత్సవం కార్యక్రమాన్ని ఈ రోజు ఆర్డీవో ఎం విజయ కుమారి, విద్యా వికాస్ నందు, లయన్స్ క్లబ్ మరియు ప్రపంచ అవయవ దాన సంస్థ ఆధ్యర్వయం లో నిర్వహింపబడ్డ "ప్రపంచం అవయవ దాన దినోత్సవం" లో పాల్గొని, అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి గారి సమక్షం లో , అవయవ దానాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో, లయన్స్ క్లబ్ చైర్మన్ శ్రీ బసవేశ్వర రావు గారు, లయన్స్ క్లబ్ ప్రముఖులు కొడాలి కిషోర్ గారు, శ్రీనివాస్ రావు గారు, ప్రముఖ ఉపాధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా, అవయవ దానాల పట్ల అవగాహన కలిపించటానికి తయారు చేసిన పోస్టర్ లు, సావిత్రిబాయి పూలే వార్షిక కాలమానం ని ఆవిష్కరించారు ప్రముఖులు సమక్షం లో, ఆర్డిఓ గారికి మరియు కాట్రగడ్డ భారతి గారికి, లయన్స్ క్లబ్ ట్రస్ట్ యాజమాన్యం సన్మానం చేసారు

# విద్యుత్తు షాకుతో ఒక్కరు మృతి



**మెండోరా,(ప్రజా జ్యోతి)ఆగస్టు 13** విద్యుత్తు షాక్ తగిలి ఒక్కరు మృతి చెందిన ఘటన మెండోరా పోలీస్ స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. కోడిచర్ల గ్రామానికి చెందిన మెట్టు కైలాస్ వయస్సు (51) అనే వ్యక్తి నిన్న బుధవారం రోజున తన ఇంటిని శుభ్రం చేసే క్రమంలో ఇంట్లో దూలలపై ఉన్న ఓ ఇనుప రేకుకు తెగి ఉన్న విద్యుత్తు తీగ తగలటంతో ఆ ఇనుప రేకును ముట్టుకున్న కైలాస్ కు ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలి కింద పడటంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటాటిన నిర్మల్ హాస్పిటల్ తరలించగా హాస్పిటల్ చేరుకోగానే కైలాస్ మృతి చెందినట్టు గుర్తించారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన మెండోరా ఎస్సై సుహాసిని తెలిపారు.

## బోధన్ మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్. పాముూరు సురేష్..



**ప్రజా జ్యోతి. బోధన్ ఆగష్టు 13..** బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ పాముూరు సురేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. అనంతరం బోధన్ పట్టణంలోని వివిధ వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న మున్సిపల్ సేవలపై మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్‌ను అడిగి తెలుసుకున్నారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు సేకరించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆయా శాఖల పరిధిలోని సమస్యలు, పెండింగ్ పనులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన సూచించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఆటో పట్టివేత...




**ప్రజా జ్యోతి., బోధన్ ఆగష్టు 13..** బోధన్ డివిజన్ సాలూర మండలంలో ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు. మండలంలోని మందర్నా గ్రామ శివారు వైపు నుంచి టాటా మ్యాజిక్ వాహనంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఆర్ఐ శంకర్ గురువారం ఖాజాపూర్ వద్ద వాహనాన్ని పట్టుకున్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం సాలూర మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్బంగా ఆయన హెచ్చరించారు.

## డోంగ్లి ప్రధాన రహదారికి మరమ్మతులు

**గుంతల్లో కాంక్రీట్ మిక్సర్‌తో పూడ్చివేత -- పనులను పరిశీలించిన తహసీల్దార్**



**డోంగ్లి ఆగష్టు 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం గ్రామంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మరమ్మతు పనులు చేపట్టారు. రహదారిపై ఏర్పడిన గుంతల్లో కాంక్రీట్ మిక్సర్ ద్వారా మిశ్రమాన్ని పోసి పూడ్చే పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ రంజిత్ కుమార్ పనులను పరిశీలించి, రహదారి మరమ్మతులు సక్రమంగా చేపట్టేలా సూచనలు చేశారు. ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టడంతో వాహనదారులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది సాయిబాబా, గ్రామా నాయకులు విలాస్ పటేల్, పంచాయతీ కార్యదర్శి సవాయి సింగ్, వార్డు సభ్యుడు రమాకాంత్,

## యశోద వైద్యుల ఆధునిక పి.ఓ.ఈ.ఎం. విధానం విజయవంతం




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు13 ( ప్రజాజ్యోతి )** అన్నం, నీరు మింగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న 40 ఏళ్ల వ్యక్తికి అరుదైన, అధునాతన వైద్య విధానమైన పెరొరల్ ఎండోస్కోపిక్ మయోటమీ (పి.ఓ.ఈ.ఎం.) చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు యశోద హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. కామారెడ్డి యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు డా. బి. శృతి సాగర్, ఎం.డి., డి.ఎం. చికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.చాలా కాలంగా సదరు రోగి ఆహారం, నీరు మింగడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైద్యులు తెలిపారు. తిన్న ఆహారం సరిగ్గా కిందికి వెళ్లకపోవడం, నీరు మింగడంలో కూడా ఇబ్బందులు తలెత్తడం వంటి లక్షణాలతో ఆసుపత్రిని సంప్రదించినట్లు చెప్పారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం సమస్యను గుర్తించి, ఆధునిక ఎండోస్కోపిక్ విధానమైన పి.ఓ.ఈ.ఎం. ద్వారా చికిత్స అందించినట్లు వివరించారు. పెరొరల్ ఎండోస్కోపిక్ మయోటమీ విధానంలో పెద్దగా కోతలు పెట్టకుండా ఎండోస్కోపీ ద్వారా అవసరమైన ప్రాంతానికి చేరుకుని, ఆహారం కిందికి వెళ్లేందుకు అడ్డంకిగా మారుతున్న కండరాలను సడలించే విధంగా చికిత్స నిర్వహిస్తారు. తద్వారా రోగికి మింగడంలో ఉన్న ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు.సాధారణ శస్త్రచికిత్సా విధానాలతో పోలిస్తే పి.ఓ.ఈ.ఎం. చికిత్సలో శరీరంపై గాయం తక్కువగా ఉండటంతో పాటు, కోలుకునే సమయం కూడా తక్కువగా ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. సరైన రోగ నిర్ధారణ, నిపుణుల పర్యవేక్షణతో ఈ విధానం ద్వారా మింగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులకు మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌కు చెందిన డా. బి. శృతి సాగర్, ఎం.డి., డి.ఎం. (గ్యాస్ట్రో), కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వెల్లడించారు. డా. శృతి సాగర్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారని తెలిపారు. డయాగ్నస్టిక్, థెరప్యూటిక్ ఎండోస్కోపీ, కొలనోస్కోపీ, మ్యానోమెట్రీతో పాటు అధునాతన ఎండోస్కోపీ విధానాలైన ఈ.ఆర్.సి.పి., ఈ.యు.ఎస్. వంటి చికిత్సా విధానాల్లో ఆమెకు ప్రత్యేక నైపుణ్యం ఉందని వివరించారు. అలాగే హెపటోబిలియరీ, ప్యాంక్రియాటిక్ వ్యాధులకు సంబంధించిన చికిత్సలోనూ ఆమె ప్రత్యేక అనుభవం కలిగి ఉన్నారని వైద్యులు తెలిపారు. కామారెడ్డి ప్రాంతంలోనే అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల క్లిష్టమైన గ్యాస్ట్రో ఎంటరాలజీ సమస్యలకు చికిత్స కోసం ప్రతిసారీ హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు.అత్యాధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి, స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా యశోద మెడికల్ సెంటర్ పనిచేస్తోందని వైద్యులు వెల్లడించారు. పి.ఓ.ఈ.ఎం. వంటి ఆధునిక చికిత్సా విధానాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ధాన్యం కల్లానికి భూమి ఇవ్వండి.. కలెక్టర్‌కు వినతి

**నిజాంసాగర్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గ్రామ రైతుల ధాన్యం ఆరబెట్టేందుకు అవసరమైన భూమిని కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ నర్మల రాజు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు వినతిపత్రం సమర్పించారు.గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 165లో సుమారు 195 ఎకరాల రెవెన్యూ భూమి ఉందని, అటవీ శాఖ అధికారులు అక్కడ మొక్కలు నాటుతున్నారని తెలిపారు.గ్రామంలో సుమారు 750 ఎకరాల సాగు భూమి ఉండటంతో పంటలు చేతికొచ్చిన సమయంలో ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గతంలో తహసీల్దార్, ఆర్డీఓలకు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.రెవెన్యూ, అటవీ శాఖలతో సంయుక్త సర్వే చేయించి రైతులకు ధాన్యం ఆరబెట్టేందుకు అవసరమైన భూమిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## దేవునిపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**ఎల్లారెడ్డి, ఆగస్టు -13(ప్రజా జ్యోతి )** మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు దేవునిపల్లిలో లింగారెడ్డిపేట్ బస్తీ దవాఖాన ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వివిధ అనారోగ్యాల గురించి అవగాహన కల్పించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు కూడా ఈ క్యాంపులో పాల్గొన్నారు. వైద్య సిబ్బంది అందరికీ సక్రమంగా పరీక్షలు చేసి తగిన సలహాలు ఇచ్చారు. అనంతరం ఈ శిబిరాన్ని ఎంఎల్ హెచ్ పీ శివ పర్యవేక్షించారు.కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్, 12వ వార్డు కౌన్సిలర్ దశరథ్,వైద్య సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి ఏర్పాట్లలో సర్పంచ్ అరిగే ధర్మతేజ

**పరిశుభ్రత కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల భాగస్వామ్యం**



**బీర్కూరు, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి ):** బీర్కూరు మండల కేంద్రంలో సోమవారం జరగనున్న నాగుల పంచమి పండుగను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో గురువారం విస్తృత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ట్రాక్టర్లతో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణానికి రంగులు వేయించి పండుగ శోభను పెంచారు. ప్రతి ఏటా నాగుల పంచమి సందర్భంగా భక్తులకు పూజలు, ప్రసాదాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పండుగ ఏర్పాట్లలో ప్రత్యేక చొరవ తీసుకుని పరిశుభ్రత పనులు పూర్తి చేయించిన సర్పంచ్ ధర్మతేజకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శేఖర్ యాదవ్, యమ చిన్న రాములు, ప్రభాకర్ యాదవ్, నారం పిరన్న, గాండ్ల లక్ష్మణ్, టెంట్ హౌస్ రాజు, నరేంద్ర గౌడ్, శివాజీ, తోట్ల సాయిలు, యమ హన్మంతు, పోతుల సాయిలు, కాజా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కొత్త పైప్‌లైన్.. విద్యార్థులకు తీరనున్న నీటి కష్టాలు



**బీర్కూర్ ప్రజాజ్యోతి , ఆగస్టు 13:** కిష్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించింది. నూతన పైప్‌లైన్ పనులు పూర్తయితే పాఠశాల ఆవరణలోనే తాగునీరు అందుబాటులోకి రానుంది. దీంతో విద్యార్థుల నీటి కష్టాలు తీరడంతో పాటు పాఠశాలలో పరిశుభ్రమైన తాగునీటి సౌకర్యం మెరుగుపడనుంది. విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి తాగునీటి సరఫరాను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ మానేవ్వ గంగొండ, ఉపసర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు కృష్ణ, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షణ కోసం యువత అడుగులు వేయాలి...!

**ఎల్లారెడ్డిలో ఘనంగా విశ్వహిందూ యువ సమ్మేళనం**

**పాల్గొన్న విద్య భారతి దక్షిణ మధ్య క్షేత్ర పూర్వ విద్యార్థి పరిషత్ సంయోజక్ హరిస్మరణ్ రెడ్డి**



**ఎల్లారెడ్డి, ఆగస్టు -13(ప్రజా జ్యోతి )** ధర్మ రక్షణ కోసం యువత సమయాన్ని కేటాయించాలి విద్య భారతి దక్షిణ మధ్య క్షేత్ర పూర్వ విద్యార్థి పరిషత్ సంయోజక్ హరిస్మరణ్ రెడ్డి అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలో స్నేహ బంక్వేట్ హాల్ లో ఏర్పాటు చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్లు పూర్తి సందర్బంగా ఎల్లారెడ్డి ఖండ విశ్వహిందూ పరిషత్ ధర్మ సమ్మేళన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్య భారతి దక్షిణ మధ్య క్షేత్ర పూర్వ విద్యార్థి పరిషత్ సంయోజక్ హరిస్మరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా యువతనుద్దేశించి మాట్లాడుతూ...!

సమాజానికి కులవ్యవస్థ రాచపుండు లాంటిదని దాన్ని నయం చేసుకుని, సమరసత వైపు సాగాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దేశంలో ప్రారంభమై ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించి విశ్వవ్యాప్తమైందని తెలిపారు. సంఘ్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మనం సంకల్పబద్దులమై, మనలో ఉన్న బలహీనతలను అధిగమించి సామాజిక సమరసత, పర్యావరణ సంరక్షణ, ఆదర్శ కుటుంబ వ్యవస్థ, స్వదేశీ జీవనవిధానం, పౌర విధులు చక్కగా పాటిస్తూ పరమ వైభవ స్థితి అయినటువంటి విశ్వగురు స్థానానికి ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, గొప్ప నాగరికత భారతదేశానిదేనని విరజానందస్వామి అన్నారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సనాతన హిందూ ధర్మం యొక్క గొప్పదనం నేడు ప్రపంచమంతా గుర్తిస్తోందని పేర్కొన్నారు. అయితే అలాంటి గొప్ప దేశంలో పుట్టిన మనమే మన దేశ ఔన్నత్యాన్ని, ధర్మ విలువలను సరిగా తెలుసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి, సర్వ దేశాల సంక్షేమం కోసం మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని ఆయన గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెడితేనే సమాజం బాగుంటుందని, యువత ధర్మం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎస్ఎస్ సహకార్యావాగ్ రెడ్డి సాయిలు, జిల్లా విశ్వహిందూ పరిషత్ సంఘటన మంత్రి వినోద్, జిల్లా గోరక్ష విశ్వాహిందూ పరిషత్ తులసి, ఎల్లారెడ్డి ఖండ కార్యవాగ్ భూపతిరాజ్, ఎల్లారెడ్డి సహకార్యవాగ్ మంచిర్యాల శ్రీకాంత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామ సభలో అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ

-మొదటిపేజీ తరువాయి


తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా గ్రామ పంచాయతీ పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి వాటిని పూర్తి చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా గ్రామ సభలో తెలియజేయడం ద్వారా వాటి పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. గ్రామ సభలో పలువురు గ్రామ ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను సర్పంచ్, పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సూచించిన అంశాలను నమోదు చేసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజలు, పాలకవర్గం, అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై కూడా చర్చ జరిగింది. గ్రామ పంచాయతీకి సంబంధించిన కార్యక్రమాలను పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ గ్రామ సభలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ సంగీత, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేట ప్రీ ప్రైమరీ పాఠశాలకు ప్రభుత్వం నుంచి

# ఆధునిక సదుపాయాలు ఆట వస్తువులు





**ప్రైమరీ స్కూల్ కి కంప్యూటర్లు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఊమర్**

**విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం సర్పంచ్ ఊమర్**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలోని ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి, మానసిక వికాసం, ఆటల ద్వారా నేర్చుకునే విధానాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వం అందించిన ఆట వస్తువులు, కంప్యూటర్లను గ్రామ సర్పంచ్ ఊమర్ ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ఊమర్ రిబ్బన్ కట్ చేసి ప్రభుత్వం అందించిన ఆట వస్తువులను ప్రారంభించడంతో పాటు, విద్యార్థుల కోసం అందుబాటులోకి వచ్చిన కంప్యూటర్లను కూడా ప్రారంభించారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పాఠశాలల అభివృద్ధికి అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఊమర్ సూచించారు. చిన్నారుల విద్యాభ్యాసంలో ఆటలకు కూడా ఎంతో ప్రాధాన్యం ఉందని, ఆటల ద్వారా పిల్లల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, సృజనాత్మక ఆలోచనా శక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

**చిన్నారుల అభివృద్ధికి ఆటలు ఎంతో అవసరం**

చిన్నారుల వయస్సుకు అనుగుణంగా ఆట వస్తువులు అందుబాటులో ఉండటం వల్ల వారు ఉత్సాహంగా పాఠశాలకు హాజరవుతారని సర్పంచ్ తెలిపారు. తరగతి గదిలో పాఠాలు నేర్చుకోవడంతో పాటు ఆటల ద్వారా అనేక విషయాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో విద్యతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

**కంప్యూటర్ విద్యపై చిన్నారులకు అవగాహన**

ప్రస్తుత సాంకేతిక యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరమని సర్పంచ్ ఊమర్ అన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు కంప్యూటర్‌పై ప్రాథమిక అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తులో సాంకేతిక విద్యను సులభంగా అభ్యసించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించిన కంప్యూటర్లను పాఠశాల సిబ్బంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో మెరుగైన వాతావరణం కల్పించేందుకు గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను గుర్తించి దశలవారీగా మెరుగుపరచేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**విద్యార్థుల్లో ఆనందం**

ప్రభుత్వం నుంచి వచ్చిన కొత్త ఆట వస్తువులు, కంప్యూటర్లు పాఠశాలలో ప్రారంభం కావడంతో విద్యార్థుల్లో ఆనందం నెలకొంది. కొత్త ఆట వస్తువులతో ఆడుకునే అవకాశం రావడం, కంప్యూటర్లను ఉపయోగించి సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునే అవకాశం లభించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలలో మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి వస్తే విద్యార్థులకు మరింత ప్రయోజనం కలుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు పట్టణ ప్రాంతాల్లో లభించే విద్యా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊమర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రీల్ టీచర్స్....

**ఖమ్మం :** ఆమె పేరు గౌతమి రాథోడ్. పేరుకు తగ్గట్టుగానే అందంగా ఉంటుంది. గొంతు కూడా శ్రావ్యంగా ఉంటుంది. పైగా గవర్నమెంట్ టీచర్. రీల్స్ చేయడం ఆమె చాలా ఇంట్రెస్ట్. తాను పనిచేస్తున్న స్కూల్లో రీల్స్ చేసేది.రీల్స్ ద్వారా ఆమె సోషల్ మీడియాలో విపరీతంగా పాపులారిటీ సంపాదించుకుంది. సెలబ్రిటీ అయిపోయింది. అనుసరించే వారు కూడా భారీగా ఉండటంతో ఆమె రేంజ్ పెరిగిపోయింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. వచ్చిన ఫేమ్ ద్వారా ఆమె కొన్ని ప్రవేట్ సంస్థలకు ప్రచారం చేస్తున్నట్టు విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయి. దీంతో విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగారు. విచారణ నిర్వహించారు. ఆమెను సస్పెండ్ చేశారు.ఇటీవల ఆమెకు పోస్టు లభించింది. విధుల్లోకి వెళ్లాల్సిన ఆమె సోషల్ మీడియా ద్వారా ఒక వీడియో రిలీజ్ చేశారు. తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆమె నిర్ణయం ఒక రకంగా సంచలనం కలిగించింది. ఆమె రీల్స్ చేస్తున్నప్పుడు తోటి ఉద్యోగులు హేళనకు గురిచేసారట. ఆమెను ఇబ్బంది పెట్టారట. తట్టుకోలేక కష్టపడి సాధించిన ఉద్యోగాన్ని వదులుకున్నానని గౌతమి సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేసింది.

## గడ్డి మందు తాగిన బాలికకు చికిత్స

**గాంధారి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలం గుజ్జుల్ తండాకు చెందిన 15 ఏళ్ల బాలిక కుటుంబ కలహంతో గడ్డి మందు తాగి అస్వస్థతకు గురైంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుజ్జుల్ తండాకు చెందిన జరుపుల దివ్య (15), తండ్రి కిషన్, 9వ తరగతి చదువుతోంది. గురువారం చెల్లెలితో గొడవ జరగడంతో మనస్తాపానికి గురై గడ్డి మందు తాగినట్లు ఏ ఎస్. ఐ ప్రకాష్ తెలిపారు.కుటుంబ



సభ్యులు వెంటనే ఆమెను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోందని ఏఎస్సై ప్రకాష్ తెలిపారు.

## బురదలో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు

**ప్రయాణికులకు తప్పని తిప్పలు..**

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**

**రామారెడ్డి గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా మారిన రహదారి**

**భారీ వాహనాలకు ఆంక్షలు.. వడ్లూరు--పోసానిపేట మీదుగా 10 కిలోమీటర్లు చుట్టూ తిరగాల్సిన దుస్థితి**

**వారం రోజుల్లోనే మూడోసారి బురదలో బస్సు..**

**కామారెడ్డి టౌన్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారులు అధ్వానంగా మారడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. రహదారులపై ఏర్పడిన గుంతలు, బురద కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా కామారెడ్డి నుంచి అన్నారం, గిద్ద తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన మార్గంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. రామారెడ్డి గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద వర్షాల కారణంగా రహదారి ప్రమాదకరంగా మారడంతో భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు, ఆర్టీసీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**బురదలో దిగబడిన ఆర్టీసీ బస్సు**

తాజాగా అన్నారం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బురదలో కూరుకుపోయింది. భారీ వర్షాలతో రహదారి మొత్తం బురదమయంగా మారడంతో బస్సు ముందుకు కదలక అక్కడే నిలిచిపోయింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. బస్సును బురద నుంచి బయటకు తీసేందుకు తీవ్రంగా ప్రయత్నించాల్సి వచ్చింది. ఈ ఘటనలో బస్సు బురదలో ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు కొంతసేపు రోడ్డుపైనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు వర్షంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారి పరిస్థితి ఎప్పుడు ఏ ప్రమాదానికి దారితీస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వారంలోనే మూడోసారి**

ఆర్టీసీ బస్సులు ఈ రహదారిలో బురదలో ఇరుక్కుపోవడం ఇదే మొదటిసారి కాదని స్థానికులు చెబుతున్నారు. వారం రోజుల్లోనే ఇది మూడో ఘటన అని ప్రయాణికులు పేర్కొంటున్నారు. గత నెల 29న కూడా గిద్ద వైపు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు వడ్లూరు రోడ్డులో పక్కకు వెళ్లి బురదలో ఇరుక్కుపోయింది. మళ్ళీ గత వారం 8 నా కూడా ఇదే పరిస్థితి ఆ సమయంలోనే స్థానికులు, ప్రయాణికులు రహదారి దుస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అయితే అప్పుడే అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ఉంటే తాజాగా మరో బస్సు బురదలో దిగబడే పరిస్థితి వచ్చేది కాదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి బస్సు ఇరుక్కుపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడిన విషయం తెలిసినా అధికారులు రహదారి పరిస్థితిని పట్టించుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద భారీ వాహనాలకు ఆంక్షలు రామారెడ్డి గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో బైకులు మినహా ఇతర భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. దీంతో కామారెడ్డి నుంచి అన్నారం, గిద్ద తదితర గ్రామాల వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోంది.



వడ్లూరు, పోసానిపేట గ్రామాల మీదుగా సుమారు 10 కిలోమీటర్లు అదనంగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుండటంతో ప్రయాణికులకు అదనపు సమయం, ఇంధన వ్యయం భారంగా మారింది. ప్రతిరోజూ పనులు, విద్య, వ్యాపారం, వ్యవసాయ అవసరాల కోసం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అత్యవసర వాహనాల రాకపోకలపై ఆందోళన

రహదారి దుస్థితి కారణంగా ఆర్టీసీ బస్సులకే రాకపోకలు కష్టంగా మారితే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, ఫైర్ ఇంజన్లు, ఇతర అత్యవసర వాహనాలు వెళ్లే పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షాలు మరింత కొనసాగితే రహదారి పరిస్థితి ఇంకాస్త దిగజారే అవకాశం ఉందని, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**

ప్రజల రాకపోకలకు కీలకమైన రహదారి వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ కనీస మరమ్మతులు చేపట్టకపోవడంపై అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాకాలం ప్రారంభం నుంచే రహదారి పరిస్థితి దెబ్బతింటున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారిపై ఏర్పడిన బురద, గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రజా రవాణా బస్సులు బురదలో ఇరుక్కుపోతుండటంతో ప్రయాణికుల భద్రతపై ఆందోళన నెలకొంది.

**తక్షణ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**

రామారెడ్డి గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద దెబ్బతిన్న రహదారిని వెంటనే పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైన చోట మట్టి, కంకర వేసి బురద సమస్యను తొలగించడంతో పాటు రహదారిని పటిష్టంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద ప్రమాదకర పరిస్థితులను తొలగించి, ప్రజలు మరియు వాహనాలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. భారీ వాహనాల రాకపోకలకు అనుకూలంగా రహదారిని పునరుద్ధరించాలని, గ్రామాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఇకనైనా అధికారులు స్పందించాలి**

వరుసగా ఆర్టీసీ బస్సులు బురదలో ఇరుక్కుంటున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రయాణికులు, స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో బస్సు ఇరుక్కున్న సమయంలోనే రహదారికి మరమ్మతులు చేపట్టి ఉంటే తాజాగా మరోసారి బస్సు బురదలో దిగబడే పరిస్థితి వచ్చేది కాదని వారు అంటున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు వెంటనే రహదారిని పరిశీలించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో సమస్యను మరింత జటిలం కాకముందే పరిష్కరించాలని కోరుతున్నారు. "ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించాలి. గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద రహదారిని పునరుద్ధరించి, రాకపోకలకు శాశ్వత పరిష్కారం చూపాలి" అని స్థానికులు కోరుతున్నారు.

## ఎన్ పి ఏ ఓవర్ డ్యూలపై ప్రత్యేక దృష్టి



**గాంధారి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి )** బ్యాంకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు సూచించారు. గాంధారి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గురువారం సిబిఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు టార్గెట్లు, ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై సమీక్షించారు. ఎన్‌పీఏ, ఓవర్‌డ్యూలు లేకుండా రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సభ్యుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని చర్చించారు. గ్రామ సంఘాలు, సీసీలు, వీవోఏలు సమన్వయంతో పనిచేసి బ్యాంకు లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, క్యాషియర్, ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీలు గొర్రె రాములు, శేఖర్, సౌజన్యతో పాటు వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, గాంధారి గ్రామ సంఘం అధ్యక్షురాలు భారతమ్మ పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా టోర్నమెంట్ల నిర్వహణకు సన్నాహాలు చేయాలి

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్‌జీఎఫ్ (ఎస్ జి ఎఫ్) మండలస్థాయి క్రీడా టోర్నమెంట్లను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రతి మండలంలో నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ ఈ. శ్రీధర్ కోరారు. మండల స్థాయిలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సీనియర్ పీడీలు (పి డి లు) ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లాలోని గౌరవ పీడీ, పీఈటీలకు



క్రీడాభివందనాలు తెలియజేస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2026--27 సంవత్సరానికి సంబంధించి ఎస్‌జీఎఫ్ షెడ్యూల్ ప్రకారం ఆయా మండలాల్లో క్రీడా టోర్నమెంట్లను సకాలంలో నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి మండలంలో క్రీడా పోటీల నిర్వహణపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మండలంలోని సీనియర్ పీడీలు చొరవ తీసుకుని సంబంధిత మండల విద్యాశాఖ అధికారి (ఏం ఈ ఓ), ప్రధానోపాధ్యాయులు (జి ఎచ్ ఏం), పీడీలు, పీఈటీలు తదితరులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్, క్రీడల ఎంపిక, వేదికలు, పాల్గొనే పాఠశాలలు, విద్యార్థులు తదితర అంశాలపై సమన్వయంతో నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్రీడా పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా పాఠశాలల స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని, ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ఉన్నత స్థాయి పోటీలకు ప్రోత్సహించేందుకు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలో క్రీడా టోర్నమెంట్ నిర్వహించే తేదీ, వేదిక, క్రీడల వివరాలు, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత బాధ్యులు తెలియజేయాలని ఈ. శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. అన్ని మండలాల్లో క్రీడా పోటీలు సమర్థవంతంగా జరిగేలా పీడీలు, పీఈటీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి పోటీలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ ఈ. శ్రీధర్ కోరారు.

## ఇస్రోజీవాడిలో ఉచిత వైద్య శిబిరం

**మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు వైద్య సిబ్బంది వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య



పరిస్థితిని పరిశీలించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని, అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు అందించారు. పరీక్షల అనంతరం వైద్య అవసరాన్ని బట్టి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. జ్వరం, నీరసం, ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సిబ్బంది సూచించారు. అలాగే వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం, దోమల నివారణ చర్యలు పాటించడం ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్లు కొత్త కల్పన, సిద్ధం సావిత్రి తదితరులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో పాటు వ్యాధులపై ముందస్తు అవగాహన కలుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల రివర్స్ గేర్.

# గులాబీ గూటివైపు చూపులు?






**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. అధికార పార్టీలో చేరితే నియోజకవర్గాలకు భారీగా నిధులు వస్తాయని, పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించిన పలువురు ఎమ్మెల్యేలకు అనుకున్న స్థాయిలో ఫలితం కనిపించకపోవడంతో అసంతృప్తి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కొందరు ఎమ్మెల్యేలు తిరిగి బీఆర్ఎస్ వైపు అడుగులు వేయాలనే ఆలోచనలో ఉన్నారన్న ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరి తర్వాత మరికొందరు కూడా ఇదే బాట పట్టే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం ఉన్నా.. దీనిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత రాలేదు. కామారెడ్డి జిల్లా బీర్కూరులో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ఊతమిచ్చాయి. తాను మంత్రి పదవి కోసం, డబ్బు కోసం కాంగ్రెస్‌లో చేరలేదని, కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని ఆయన స్పష్టం చేశారు. అయితే తాను ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదన్న అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సమయంలో బాన్సువాడ నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని పోచారం గుర్తు చేశారు. కానీ ఆ హామీలు పూర్తిగా అమలు కాలేదన్న భావన ఆయన వ్యాఖ్యల్లో వ్యక్తమైంది. మంత్రులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా సీఎం మాటలను పట్టించుకోవడం లేదని ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని అంతర్గత పరిస్థితులపై చర్చకు దారితీశాయి. సీఎం స్వయంగా చెప్పినా పనులు జరగడం లేదని, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలకంగా వ్యవహరించే వేం నరేందర్‌రెడ్డికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేదని పోచారం పేర్కొన్నట్లు సమాచారం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా గెలిచి, ఆ తర్వాత అధికార కాంగ్రెస్ కండువా కప్పుకున్న పదిమంది ఎమ్మెల్యేల పరిస్థితి ప్రస్తుతం ముందు నుయ్యి.. వెనుక గొయ్యిలా తయారైంది. ప్రధానంగా బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇటీవల కామారెడ్డి జిల్లా బీర్కూరు ఆత్మీయ సమావేశంలో చేసిన తీవ్ర వ్యాఖ్యలు కాంగ్రెస్ అంతర్గత కలహాలను బహిర్గతం చేశాయి. "నేను మంత్రి పదవి కోసమో, నిధుల కోసమో పార్టీ మారలేదు.. కేవలం బాన్సువాడ అభివృద్ధి కోసమే వచ్చా. కానీ, ఆరు నెలల్లో పెండింగ్ పనులు పూర్తి చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి హామీలు అమలు కావడం లేదు" అని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చివరికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా ఫోన్లు ఎత్తడం లేదని ఆయన చేసిన ఆరోపణలు ప్రభుత్వంలో ఫిరాయింపుదారులకు దక్కుతున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తున్నాయి. పోచారం శ్రీనివాసరెడ్డి మాత్రమే కాదు, పార్టీ మారిన ఇతర ఎమ్మెల్యేల పరిస్థితి కూడా ఇలాగే ఉందన్న చర్చ జరుగుతోంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని, గత పాలనను ప్రశంసిస్తూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికర చర్చకు దారితీశాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో ఆయన సోదరుడు బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేసి మంచి ఫలితాలు సాధించడం, గూడెం 'ఘర్ వాపసీ'కి సంకేతంగా భావిస్తున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిలు సైతం తమ నియోజకవర్గాల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల తిరుగుబాటు సంకేతాలతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. అయితే, ఒకవైపు పాత కాంగ్రెస్ నాయకుల నుంచి వస్తున్న తీవ్ర వ్యతిరేకత, మరోవైపు నిధుల లేమితో ఫిరాయింపు ఎమ్మెల్యేలు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే కొందరు కీలక ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం జోరందుకుంది. అధికార పార్టీ కండువా కప్పుకున్న వేళ కనిపించిన ఉత్సాహం ఇప్పుడు ఆవిరైపోయింది. సొంత నియోజకవర్గాల్లో ప్రజలకు ముఖం చూపించలేక ఈ ఎమ్మెల్యేలు సతమతమవుతున్నారు.

### అడకత్తెరలో రెబల్ ఎమ్మెల్యేలు

2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అయితే పార్టీ మారిన తర్వాత కూడా కాంగ్రెస్‌లో వారికి పూర్తి స్థాయి రాజకీయ స్థానం దక్కలేదన్న అసంతృప్తి ఉందని వారి అనుచర వర్గాలు చెబుతున్నాయి. నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్థానిక నేతలు, అనుచరుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అధికార పార్టీలోకి వెళ్లిన తర్వాత నిధులు, అభివృద్ధి పనులు వేగంగా వస్తాయని భావించినా.. చాలా చోట్ల పనులు ముందుకు కదలకపోవడం ఎమ్మెల్యేలకు ఇబ్బందిగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్నట్లు కనిపిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆయన సోదరుడు బీఆర్ఎస్‌లో చేరడం, ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పనిచేయడం రాజకీయంగా చర్చకు దారితీసింది. పటాన్‌చెరు పరిధిలో బీఆర్ఎస్ మెరుగైన ఫలితాలు సాధించడంతో గూడెం రాజకీయ వైఖరిపై మరింత ఆసక్తి ఏర్పడిందిజగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఒత్తిడి ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కీలక రోడ్డు పనులు పార్టీ మారి రెండేళ్లు గడిచినా ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం ఆయనకు ఇబ్బందిగా మారిందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. గుర్రం లిఫ్ట్ పథకం పనులు చేపట్టడంతో పాటు పలు రిజర్వాయర్ల సామర్థ్యాన్ని పెంచితే నియోజకవర్గానికి ప్రయోజనం కలుగుతుందని ఆయన భావిస్తున్నారు. అయితే ఈ పనుల్లో జాప్యం జరుగుతుండటం ఆయనను కూడా అసంతృప్తికి గురిచేస్తున్నట్లు సమాచారం. ఫిరాయింపు ఎమ్మెల్యేల నుంచి వరుసగా అసంతృప్తి వ్యక్తమవుతుండటంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ అంశంపై ఆరాతీసినట్టు సమాచారం. పోచారం వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ.. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులతో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. అయితే ఎమ్మెల్యేల స్థాయిలో పరిస్థితులు అంత సాఫీగా లేవన్న సంకేతాలు మాత్రం కనిపిస్తున్నాయి. పార్టీ మారిన సమయంలో ఉన్న రాజకీయ ఉత్సాహం తగ్గిపోవడం, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయం కుదరకపోవడం, అభివృద్ధి పనులకు నిధులు అందకపోవడం, తమ రాజకీయ భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలు వారిని ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో కొందరు ఇప్పుడు తమ నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తున్నారన్న ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. అధికార పార్టీలో చేరిన సమయంలో నియోజకవర్గ అభివృద్ధి, రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న నిర్ణయం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదన్న భావన కొందరిలో బలపడుతున్నట్లు సమాచారం. పోచారం బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయడం, గూడెం మహిపా ల్‌రెడ్డి కాంగ్రెస్‌కు దూరంగా కనిపించడం, దానం నాగేందర్ ఇటీవల బీఆరెస్ నాయకత్వాన్ని పొగడటం, సంజయ్ కుమార్, కృష్ణమోహన్‌రెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఒత్తిడి ఎదుర్కొంటుండటం.. ఇవన్నీ ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్ అడుగులు ఎటు పడతాయా అన్న ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే నిజంగానే వీరిలో కొందరు తిరిగి బీఆర్ఎస్‌లోకి వెళ్తారా? లేక ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తిని చల్లార్చి వారిని పార్టీలోనే కొనసాగేలా చూస్తారా? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రశ్నగా మారింది.

# మండలిలో జన్ జీ...

**వరంగల్ :** తెలంగాణ రాజకీయం ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిసినా.. ఇప్పుడు రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. సాధారణంగా ఎన్నికల సమయానికి కొన్ని నెలల ముందు హడావుడి కనిపించడం సహజం, కానీ ఈ సారి ఏకంగా ముందే ప్రధాన రాజకీయ పార్టీల తరఫున యువ నాయకులు, కొత్తతరం ఆశావాహులు క్షేత్రస్థాయిలో పావులు కదుపుతు న్నారు. ముఖ్యంగా గ్రాడ్యుయేట్ స్థానాల్లో విద్యావంతులు, యువత ఓటర్లుగా ఉండటంతో సాంప్రదాయ రాజకీయ సీనియర్ల కంటే ఫైర్‌బ్రాండ్ నాయకత్వం, విద్యాధికులైన యువ నేతల వైపే పార్టీలు మరియు ఓటర్లు మొగ్గు చూపే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాబోయే కాలంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి ప్రస్తుతం బీఆర్ఎస్ నేత సురభి వాణీదేవి ప్రాతిపదికన ఉన్న ఈ సీటు గడువు 2027 మార్చితో ముగుస్తుంది. రాజధాని నగరం, ఐటీ కారిడార్ విస్తరించి ఉన్న ప్రాంతం కావడంతో ఇక్కడ గెలుపు పార్టీల ప్రతిష్టకు ప్రతీకగా మారింది. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గతంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. కానీ ఆయన ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిదగా తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. ఆయన ను కాంగ్రెస్ సస్పెండ్ చేసింది. ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోటీల్లో పాత తరం నేతల కంటే యువత, సోషల్ మీడియా ప్రభావం ఉన్న నాయకులే ప్రముఖంగా వినిపిస్తున్నారు. టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్, అధికార ప్రతినిధిగా కాంగ్రెస్



వైఖరిని గట్టిగా వినిపిస్తున్న సామ రామ్మోహన్ రెడ్డి ఈసారి కాంగ్రెస్ తరఫున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రేసులో బలమైన అభ్యర్థిగా ప్రచారంలో ఉన్నారు. విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించి, గడిచిన కొన్నేళ్లుగా టీవీ డిబేట్లు, క్షేత్రస్థాయి ఉద్యమాల ద్వారా యువతలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారాయన.

హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ లేదా మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధి నుంచి ఆయన పోటీ చేసే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. విద్యాధికుడైన రాకేష్ రెడ్డి గత వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపఎన్నికలో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి హోరాహోరీ పోరాటం ఇచ్చారు. ఉపఎన్నికలో స్వల్ప తేడాతో ఓడినప్పటికీ లక్షకు పైగా మొదటి ప్రాధాన్యత ఓట్లను సాధించి తన సత్తా చాటారు. రాబోయే ఎమ్మెల్సీ సమరంలో ఆయన మళ్లీ ప్రధాన పోటీదారుడిగా నిలబడేందుకు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎన్నికలు ఓ రకంగా పనితీరుకు పరీక్షగా మారనున్నాయి. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, గ్రూప్స్ నియామకాలపై విద్యావంతుల్లో ఉన్న అభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ భావిస్తోంది. అందుకే అగ్రెసివ్ కాన్ఫిడెంట్ ఉన్న యువ ముఖాలను బరిలోకి దింపే యోచనలో ఉంది. మరోవైపు, కోల్పోయిన కేడర్ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువ గ్రాడ్యుయేట్లను, విద్యాధికులను ముందు వరుసలో నిలబెడుతున్నారు. ఇక బీజేపీ తన అర్బన్ ఓట్ బ్యాంక్, హిందుత్వ కేడర్‌తో పాటు విద్యావంతుల మద్దతుతో రెండు స్థానాల్లో సత్తా చాటాలని గ్రౌండ్ వర్క్ వేగవంతం చేసింది. త్వరలో ఎన్నికల సంఘం ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభించే అకాశం ఉంది. అప్పటి నుంచే అసలు వార్ ప్రారంభం కనుంది. రాకేష్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి వంటి సోషల్ మీడియా లీడర్లు ఇప్పటికే వందలాది ఐటీ నిపుణులు, నిరుద్యోగులతో డైరెక్ట్ కనెక్ట్ సాధిస్తుండటం ఈ కొత్తతరం రాజకీయాన్ని తెలియజేస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుపోటములను నిర్ణయించేది రెండు ప్రధాన అంశాలు. మొదటిది మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్ల ప్రాసెస్ అయితే, రెండోది ప్రభుత్వ ఉద్యోగాల నియామ కాలు . ఉద్యోగ ప్రకటనల అమల్లో జాప్యం జరిగితే అది అధికార పార్టీ అభ్యర్థులకు ప్రతికూలంగా మారే ముప్పు ఉంటుంది. అదే సమయంలో ప్రతిపక్షాలు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా సరైన ప్రత్యామ్నాయ అజెండాను చూపిస్తే తప్ప పట్టభద్రుల ఓట్లను ఆకర్షించలేవు. ఈ సమీకరణాల మధ్య రాబోయే గ్రాడ్యుయేట్ సమరం తెలంగాణ రాజకీయాల్లో ఒక ట్రెండ్ సెట్టర్‌గా మారబోతోంది.

## మారనున్న కేబీఆర్ పార్కు రూపు రేఖలు



**హైదరాబాద్ :** హైదరాబాద్ ప్రజలకు మరో సూపర్ న్యూస్. నగరంలో ప్రముఖ పార్క్‌గా ప్రసిద్ధి పొందిన కేబీఆర్ పార్క్ వద్ద రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ఈ పార్క్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణానికి ముందడుగు వేసింది. మొత్తం 14 నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఏడు ప్రధాన కూడళ్ల వద్ద ఈ నిర్మాణాలు జరగనున్నాయి. మొన్నటివరకు కోర్టు కేసులు, భూసేకరణ ప్రక్రియ వల్ల కొంత జాప్యం జరగగా.. ఇప్పుడు అవన్నీ తొలగిపోయాయి. దీంతో అధికారులు ప్రక్రియను మరింత వేగవంతం చేశారు. రెండేళ్లల్లో పనులన్నీ పూర్తి చేయాలనే లక్ష్యం నిర్దేశించుకున్నారు. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా పనులు త్వరతగతిన పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 నుంచి కేబీఆర్ పార్క్ రోడ్డు మధ్య నాలుగు లైన్ల ఫ్లైఓవర్ ఉంటుంది. ఇక పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపుకు 3 లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇక మహారాజా అగ్రసేన జంక్షన్ నుంచి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 వైపు 2 లైన్ల ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఇక ఫిల్మ్ నగర్-బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 మధ్య 2 లైన్లతో కూడిన ఫ్లైఓవర్ ప్రతిపాదించారు. అలాగే జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్-జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 మధ్య 2 లైన్ల ఫ్లైఓవర్ ఉంటుంది. ఇక వీటితో పాటు మొత్తం 6 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు 2 లైన్ల అండర్ పాస్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుంచి ఫిల్మ్ నగర్ వైపు ఒక అండర్ పాస్, ఎల్వీ ప్రసాద్ నుంచి పంజాగుట్ట వైపు 3 లైన్ల అండర్ పాస్, రోడ్డు నెంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ వరకు ఒక అండర్ పాస్ ఉంటుంది. దాదాపు ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రూ.1090 కోట్లు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. వీటిల్లో నిర్మాణ పనుల కోసం రూ.699.75 కోట్లు ఖర్చు కానుండగా.. భూసేకరణ ప్రక్రియ కోసం రూ.390 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేస్తున్నారు. ఉక్కు వంతెనల నిర్మాణం వల్ల భూసేకరణ ఖర్చు తగగ్గుతుందని, తక్కువ స్థలంలోనే పనులు చేపట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే కేబీఆర్ పార్క్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ తగ్గుతుంది. సిగ్నల్ ఫ్రీ జర్నీ వాహనదారులకు లభించనుంది. హైటెక్ సిటీ, ఫిల్మ్ నగర్ వె?పు వెళ్లేవారు వేగవంతంగా చేసుకోవచ్చు.

## బండికి కీలక బాధ్యతలు



**హైదరాబాద్ :** తెలంగాణలో ఏలాగైనా అధికార పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ పావులు కదుపుతోంది. ఈ క్రమంలోనే రాబోయే అసెంబ్లీ సమరానికి పార్టీని సిద్ధం చేసేందుకు నేతృత్వంలో మార్పులు ఉంటాయా, లేక ప్రస్తుత సారథ్యాన్నే కొనసాగిస్తారా అనే అంశం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును తప్పించి, గతంలో పార్టీని పరుగులు తీటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు మళ్లీ రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాజకీయ వర్గాల్లో బండి సంజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, బీజేపీ జాతీయ నాయకత్వం నుంచి మాత్రం నాయకత్వ మార్పుపై స్పష్టమైన సంకేతాలేవీ వెలువడలేదు. షెడ్యూల్ ప్రకారం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2028లో జరగాల్సి ఉంది. ఒకవేళ కేంద్రం ప్రతిపాదిస్తున్న 'జమిలి' విధానం అమల్లోకి వస్తే, ఇవి 2029 మే లేదా జూన్ నాటికి మారే అవకాశం ఉంది. ఈ లెక్కన ప్రస్తుత అధ్యక్షుడు రాంచందర్ రావు పదవీకాలం ఇంకా సుమారు రెండేళ్లకు పైగా ఉంది. ఎన్నికలకు ఇంకా తగినంత సమయం ఉన్నందున, ఇప్పుడు హడావుడిగా అధ్యక్షుడిని మార్చడం వల్ల పార్టీలో నూతన అసంతృప్తులు, సమన్వయ లోపాలు తలెత్తే ప్రమాదం ఉందని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో కేవలం బండి సంజయ్ మాత్రమే కాకుండా మరికొందరు అగ్రనేతలు కూడా ఉన్నారు. తెలంగాణలో బీజేపీని దూకుడుగా ముందుకు తీసుకెళ్లిన అనుభవం బండి సంజయ్ కి ఉంది. కార్యకర్తలలో ఉన్న విపరీతమైన క్రేజ్, అధికార పార్టీకి గట్టి పోటీ ఇవ్వగలరనే నమ్మకం ఆయనకు సానుకూల అంశాలు. ఇక ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావు కూడా పార్టీ అధ్యక్ష పీఠం ఆశిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మంచి పట్టున్న ఈ సీనియర్ ఎంపీలు కూడా అధ్యక్ష బాధ్యతల కోసం జాతీయ నాయకత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే నూతన అధ్యక్షుడిని నియమిస్తే, ఆయన రాష్ట్రవ్యాప్తంగా పార్టీపై పూర్తి పట్టు సాధించడానికి కొంత సమయం పడుతుంది. ఈ విరామం ఎన్నికల సమయానికి పార్టీకి ప్రతికూలంగా మారవచ్చని కొందరు విశ్లేషిస్తున్నారు. అందుకే అధ్యక్షుడిని మార్చడం కంటే, రాంచందర్ రావునే పదవిలో కొనసాగిస్తూనే.. రేసులో ఉన్న ఇతర కీలక నేతలకు వివిధ కీలక బాధ్యతలు అప్పగించాలనే ఆలోచనలో హైకమాండ్ ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా నియోజకవర్గాల వారీగా పార్టీని బలోపేతం చేయడం, బలమైన సామాజిక వర్గాలను బీజేపీ వైపు తిప్పుకోవడం, నాయకుల మధ్య సమన్వయాన్ని పెంచడంపైనే పార్టీ దృష్టి సారిస్తోంది. మొత్తానికి, బండి సంజయ్ లేదా ఇతర నేతల పేర్లు ఎంతగా ప్రచారంలో ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి రాంచందర్ రావు నేతృత్వంలోనే కమలనాథులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే 'జమిలి' నిర్ణయం, మారే రాజకీయ సమీకరణాలను బట్టి చివరి నిమిషంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి!

## మాస్ డ్యాన్స్‌తో షేక్ చేస్తున్న ప్రీతిరెడ్డి

**హైదరాబాద్ :** ఎక్స్ మినిస్టర్ మల్లారెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన ఏం మాట్లాడినా సరే సంచలనంగానే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆయన చేసే కామెంట్లు.. వేసే డ్యాన్సులు.. ఇవన్నీ కూడా ట్రెండింగ్లో ఉంటాయి. మల్లారెడ్డి మాత్రమే కాదు.. ఇప్పుడు ఆయన కోడలు కూడా మామ చూపించిన దారిలోనే నడుస్తున్నట్టు తెలుస్తోంది. మల్లారెడ్డికి ఇద్దరు కుమారులు. అందులో భద్రారెడ్డి సతీమణి ప్రీతి రెడ్డి. ఈమె మల్లారెడ్డి విద్యాసంస్థలను పర్యవేక్షిస్తూ ఉంటారు. ఈమెకు సోషల్ మీడియాలో యాక్టివా ఉండడం చాలా ఇష్టం. సోషల్ కార్యక్రమాలు కూడా చేపడుతూ ఉంటారు. మల్లారెడ్డి తరహాలోనే కామెంట్లు చేస్తూ ఉంటారు. ఈమె మాట్లాడే మాటలు.. చేసే డ్యాన్సులు ఆసక్తికరంగా ఉంటాయి. అప్పట్లో ఈమె తన మామతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. చాలాసేపు మాట్లాడుకున్నారు. అప్పట్లోనే ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతుందని వార్తలు వచ్చాయి. గత ఏడాది బోనాల వేడుకలు జరిగినప్పుడు బిజెపి ఎంపీ.. కేంద్రమంత్రి బండి సంజయ్ తో కలిసి ఆమె కార్యకర్త ఇంటికి వెళ్లారు. అక్కడ భోజనం కూడా చేశారు. ఈమె పేరు మీద అక్కడి బిజెపి కార్యకర్తలు ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. దీంతో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని ప్రచారం జరిగింది.

## విబ్ జి రామ్ జి పథకం కింద ఎకో పాండ్ మరియు

# వెదురు సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వం నిర్ధారించిన 9 వరి రకాలను వేసిన రైతులు రిజిస్ట్రీ చేసుకునేలా రైతు వేదికల ద్వారా తెలియజేయాలి**

**పంటల ప్రస్తుత స్థితిగతులతో మంత్రి ఆరా**

**డిపార్ట్ మెంట్ల వారిగా ఆస్థులు మరియు భూముల వివరాలు ప్రభుత్వానికి అందించాలి**

**నకిలీ డిఏపి తయారుచేసిన వారిపై కఠిన చర్యలు.. 8 మందిపై కేసులు, 6 గురు అరెస్ట్**

**మార్కెట్లలో ఆర్ డి వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి : మార్కెటింగ్ డైరెక్టర్ కు ఆదేశం**



సచివాలయంలో తన శాఖ పరిధిలోని వివిధ శాఖలు, సంస్థల ఉన్నతాధికారులతో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా మంత్రి సమీక్షించారు. పథకాల అమలును మరింత వేగవంతం చేయాలని, రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విబ్ జి రామ్ జి కింద ఎకో పాండ్లు మరియు వెదురు సాగు చేపట్టేలా పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సెక్రటరీని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ధారించిన 9 వరి రకాలను సాగు చేసిన రైతులు, ఎఈఓ ల దగ్గర రిజిస్ట్రీ చేసుకునే విధంగా రైతువేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రస్తుత పంట పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఇప్పటివరకు రైతులకు సబ్సిడీపై ఎన్ని వ్యవసాయ యంత్రాలు అందించారనే వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యంత్రాల పంపిణీలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రైతులకు సేవలందించేందుకు అవసరమైన మేరకు ఉద్యోగులను భర్తీ చేసుకోవాలని, అవసరమైతే ఇతర శాఖల నుంచి సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమ పథకాల అమలులో సిబ్బంది కొరతను కారణంగా చూపించే పరిస్థితి ఉండకూడదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే ప్రతి పైసాను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.

మార్క్‌ఫెడ్‌కు మంజూరైన 65 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలను వరి అధికంగా పండించే జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని మంత్రి సూచించారు. ఉద్యోగుల హాజరుపై రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అన్ని శాఖల్లో అమలు చేసి, ప్రతి ఉద్యోగి హాజరును అందులో నమోదు చేయాలని ఆదేశించారు. విధులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఒకే తరహా విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే అవకాశాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్‌ను మంత్రి ఆదేశించారు. దీనివల్ల పరిపాలనా వ్యవస్థ మరింత సరళంగా మారడంతో పాటు పర్యవేక్షణ సమర్థవంతంగా ఉంటుందని అన్నారు.

**ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలి**

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణను మరింత వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. నర్సరీల్లో మిగిలిపోయిన మొక్కలను వెంటనే విక్రయించి, వచ్చే నెలకు కొత్త మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ఎక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంటే ఆ జిల్లాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు మొక్కలు లేవనే సమాధానం రాకూడదని, రెండు మూడు రోజుల్లోనే వారికి మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

నర్సరీలు లక్ష్యం కంటే రెండింతల మొక్కలను పెంచాలని, ఖర్చు ఎంతైనా నాణ్యమైన విత్తనాలను సమకూర్చి అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన మొక్కలను రైతులకు అందించాలని ఆదేశించారు. సంవత్సరానికి 2 లక్షల ఎకరాలు లక్ష్యం పెట్టుకొని అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. అన్ని శాఖల వద్ద ఉన్న భూములు, ఆస్తుల వివరాలను తెప్పించుకుని, నర్సరీలకు భూమి అవసరమైతే ఇతర శాఖల ఖాళీ స్థలాలను లీజు ప్రాతిపదికన వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సెక్రటరీని ఆదేశించారు. డ్రిప్ కంపెనీలతో మాట్లాడి ఆయిల్‌పామ్ కంపెనీలే రైతులకు నేరుగా డ్రిప్ వ్యవస్థలను ఏర్పాటు చేసేలా చూడాలని సూచించారు.

ఆయిల్‌పామ్ మిల్లుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ట్రయల్ రన్స్ ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన గడువులు పూర్తయిన తర్వాత కూడా పనులు కొనసాగుతున్నాయని చెప్పడం సరికాదన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు కనీసం ఒక ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతుల్లో మరింత ఉత్సాహం కలుగుతుందని అన్నారు. హైదరాబాద్‌లోని విజయ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ తేదీని ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్, మిడ్‌డే మీల్స్ కార్యక్రమాలకు అవసరమైన కూరగాయలను ఆయా ప్రాంతాల్లోని రైతుల నుంచే కొనుగోలు చేసేలా, అలాగే వంట నూనెగా విజయ ఆయిల్‌ను వినియోగించే అంశంపై హారేకృష్ణా చారిటీ ట్రస్ట్ ప్రతినిధులతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు.

**నకిలీ డీఏపీపై కఠిన చర్యలు**

నకిలీ డీఏపీ తయారీకి సంబంధించి 8 మందిపై కేసులు నమోదు చేసి, 6 మందిని అరెస్ట్ చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టవద్దని మంత్రి తుమ్మల ఆదేశించారు. నకిలీ డీఏపీ ఎంతమేరకు, ఎవరెవరికి విక్రయించారో పూర్తి వివరాలు సేకరించి, నష్టపోయిన రైతులకు సంబంధిత వ్యక్తుల నుంచే పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# అత్యుత్తమ దానం - అవయవ దానం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళి మోహన్




**మహబూబాబాద్ :** జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 'ప్రపంచ అవయవ దాన దినోత్సవం' సందర్భంగా గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి శ్రీమతి షాలిని షాకెల్లి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సంస్థ చైర్మన్ కె. మురళి మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ? న్యాయ మూర్తి మాట్లాడుతూ.. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడు పడవోయ్' అన్న గురజాడ మాటలకు నిలువెత్తు నిదర్శనం అవయవ దానమని, ఒకరి చిన్న త్యాగం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు."బ్రెయిన్ డెడ్ (మస్తిష్క మరణం) పొందిన వ్యక్తుల కుటుంబ సభ్యులు ధైర్యంతో ముందుకు వచ్చి అవయవ దానానికి అంగీకరిస్తే, ఎంతోమంది నిరాశలో ఉన్న బాధితులకు నూతన జీవితాన్ని అందించవచ్చని తెలిపారు.? అవయవ దానం పట్ల సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరూ దీనిపై విస్తృత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.? 'మానవ అవయవాల మార్పిడి చట్టం' మరియు అవయవ దాన నమోదు ప్రక్రియపై న్యాయపరమైన అంశాలను వివరించారు. అననంతరం అవయవ దానం ద్వారా కాలేయ మార్పిడి జరిగినటువంటి గ్రహీత పరకాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అవయవాల కోసం ఎదురు చూసే వారికి జీవన్ దాన్ సంస్థ వరం లాంటిదాన్నారు. హైదరాబాద్ లోని నిమ్స్ కేంద్రంగా ఇది పనిచేస్తుండగా అవయవం అవసరమైన వారు జీవన్ దాన్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలియచేశారు. అనంతరం న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ..పుట్టుక నీది చావు నీది, బ్రతుకంతా సమాజానిది' అన్న కాళోజీ మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని బ్రతికి ఉన్నంత కాలం సమాజానికి సేవ చేయడమే కాక, మరణానంతరం కూడా తన అవయవాల ద్వారా మరొకరి శరీరంలో జీవాన్ని నిలపడం కంటే పెద్ద సమాజ సేవ మరొకటి ఉండదన్నారు.ఈ సందర్భంగా అవయవ దానం, నేత్ర దానం మరియు శరీర దానం చేయదానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సమ్మతి పత్రాలను పూరించి అందించిన ఉదార స్వభావులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. వారి సామాజిక బాధ్యతను, దేశభక్తిని కొనియాడుతూ వారికి 'జాతీయ జెండా'ను ప్రశంసా పూర్వకంగా అందజేసి సత్కరించారు.?ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీమతి స్వాతి మురారి , అర్వపల్లి కృష్ణతేజ్, కోర్ట్ సిబ్బంది, సమన్వయ అధికారి,కోర్టు విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు

# జేబీపీ పోరాటంతో డీపీఆర్ టెండర్ రద్దు

**టెండర్ రద్దుతో చేతులు దులుపుకోవడం కాదు.**

**.అవినీతి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**ప్రజా పోరాటాలకు ఎవరైనా తలవంచాల్సిందే**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**పాల్వంచ :** కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న నిరంతర ప్రజా పోరాటానికి మరోసారి విజయం లభించిందని ఆపార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.జైభీమ్ రావ్ భారత్ పార్టీ పోరాటం నేపథ్యంలో డీపీఆర్ టెండర్‌ను రద్దు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.పాల్వంచ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో యెర్రా కామేష్ మాట్లాడుతూ..ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా, పారదర్శకతకు తావులేకుండా వ్యవహరిస్తే ప్రజా ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలపై న్యాయబద్ధంగా, నిరంతరం పోరాటం చేస్తే చివరకు అధికార యంత్రాంగం కూడా ప్రజల డిమాండ్లకు తలవంచాల్సిందేనని అన్నారు."డీపీఆర్ టెండర్ రద్దు చేయడంతో సమస్య పూర్తయినట్లు అధికారులు భావించకూడదని",టెండర్ ప్రక్రియలో అవినీతి,అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం "టెండర్ రద్దు చేసి చేతులు దులుపుకోవడం ప్రజలను మోసం చేయడమే" అని యెర్రా కామేష్ వ్యాఖ్యానించారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే ఏ ప్రయత్నాన్నైనా జైభీమ్ రావ్ భారత్ పార్టీ అడ్డుకుంటుందని ఆయన హెచ్చరించారు.టెండర్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలని,నిబంధనలను ఉల్లంఘించిన అధికారుల పాత్రపై విచారణ జరిపించాలని,ఇప్పటికే డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్,తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు.ప్రజా సమస్యలపై జేబీపీ పోరాటం ఇక్కడితో ఆగదని యెర్రా కామేష్ తెలిపారు.కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలు, ప్రజా నిధుల దుర్వినియోగంపై పార్టీ నిరంతరం నిఘా ఉంచుతుందని అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని యెర్రా కామేష్ స్పష్టం చేశారు,డీపీఆర్ టెండర్ రద్దు ప్రజా పోరాటానికి వచ్చిన ప్రాథమిక విజయమేనని,అయితే అసలు బాధ్యులపై చర్యలు తీసుకున్నప్పుడే పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పాల్వంచ,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు నిట్టా నర్సింహా,శంకర్ తదితరులు పాల్గొన్నారు

## బిడ్ వేసి చేతులెత్తేసిన బిల్డర్.. రూ.5 కోట్లు లాస్

**హైదరాబాద్ :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనం సృష్టిస్తూ కోకాపేట ప్లాట్ నంబర్ 17లో 4.59 ఎకరాల భూమికి ఎకరాకు రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ వేసిన వజ్రా కన్‌స్ట్రక్షన్స్ చెల్లింపులు చేయలేకపోయింది. దీంతో వేలం నిబంధనల ప్రకారం హెచ్ఎమ్‌డీఏ సదరు సంస్థ చెల్లించిన రూ. 5 కోట్ల ఈఎమ్‌డీ డిపాజిట్‌ను జప్తు చేసింది. ప్రీ-లాంచ్ విక్రయాల ద్వారా నిధులు సమీకరించాలనే వ్యూహం ఫలించకపోవటంతో భూమితో పాటు డిపాజిట్‌నూ సదరు సంస్థ కోల్పోయింది. కాగా, ఈ భూమిని మళ్లీ వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన కోకాపేట నియోపొలిస్ భూముల వేలంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వేలంలో రికార్డు స్థాయిలో భారీ బిడ్ వేసి ప్లాట్‌ను దక్కించుకున్న వజ్రా కన్‌స్ట్రక్షన్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్ణీత గడువులోగా నిధులు చెల్లించలేక చేతులెత్తేసింది. దీంతో వేలం నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ.. హెచ్ఎండీఏ సదరు నిర్మాణ సంస్థ భద్రతా డిపాజిట్‌గా చెల్లించిన రూ. 5 కోట్ల అర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఓఆ)ని జప్తు చేసింది.కోకాపేట ప్లాట్ నంబర్ 17లోని 4.59 ఎకరాల భూమికి వజ్రా కన్‌స్ట్రక్షన్స్ ఎకరాకు ఏకంగా రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ దాఖలు చేసి భూములు దక్కించుకుంది. ఈ లెక్కన ఆ భూమి మొత్తం విలువ రూ. 626 కోట్లకు పైగానే ఉంటుంది. అయితే, భూమి కొనుగోలుకు అవసరమైన పూర్తి ఆర్థిక ఇన్వెస్ట్‌మెంట్ సొంతంగా లేనప్పటికీ.. ప్రాజెక్టు ప్రకటించి ప్రీ-లాంచ్, ఓపెన్ టు పబ్లిక్ విక్రయాల ద్వారా కొనుగోలుదారుల నుంచి ముందస్తుగా నిధులు సమీకరించి ప్రభుత్వానికి చెల్లించవచ్చని ఆ సంస్థ భావించింది. అయితే మార్కెట్‌లో ఆశించిన స్థాయిలో ప్రీ-లాంచ్ విక్రయాలు జరగకపోవడంతో ఆ వ్యూహం ఫలించలేదు.నిర్ణీత గడువు ముగిసినా డబ్బులు చెల్లించకపోవటంతో రూ. 5 కోట్ల డిపాజిట్‌ను హెచ్ఎండీఐ జప్తు చేసింది. ఫలితంగా వజ్రా కన్‌స్ట్రక్షన్స్ రూ. 600 కోట్లకు పైగా విలువైన కోకాపేట స్థలంతో పాటు రూ. 5 కోట్ల నగదును కోల్పోయి రెండు రకాలుగా నష్టాన్ని మూటగట్టుకుంది. భవిష్యత్ ప్రాజెక్టు విక్రయాలను నమ్ముకొని ఆర్థిక సామర్థ్యానికి మించి బిడ్లు వేయడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన స్పష్టం చేస్తోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. చెల్లింపులు జరగని నేపథ్యంలో ప్లాట్ నంబర్ 17 కింద ఉన్న 4.59 ఎకరాల స్థలానికి త్వరలోనే మళ్లీ పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించాలని హెచ్ఎండీఏ నిర్ణయించింది. గత వేలంలో ఎకరాకు 136.50 కోట్ల కోట్లకు పైగా పలుకగా.. కొత్త వేలంలో ఈ స్థలానికి ఎలాంటి ధర నమోదవుతుందనేది ఇప్పుడు నగర రియల్టీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.కోకాపేట్‌లోని నియోపోలిస్, గోల్డెన్ మైల్ లేఅవుట్లతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములను వేలం వేయడానికి హెచ్ఎండీఏ సిద్ధమైంది. నిధుల సమీకరణే లక్ష్యంగా వేలానికి రెడీ అయ్యారు. నియోపోలిస్‌లో ఎకరానికి కనీస ధర రూ. 120 కోట్లుగా నిర్ణయించగా.. గోల్డెన్ మైల్‌లో రూ. 70 కోట్లుగా ఫిక్స్ చేసారు. ఈ వేలం ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 9 వరకు జరగనుంది. మోకిలా, బాచుపల్లి, సూరారం వంటి నివాస ప్రాంతాల్లోని ఖాళీ ప్లాట్లను సైతం ఈ-వేలంలో ఉంచారు.

## డీలిమిటేషన్ కు తమిళనాడు క్లియర్

**చెన్నై :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై తమిళనాడు శాసనసభ అత్యంత ప్రాధాన్యత కలిగిన తీర్మానాన్ని ఆమోదించింది. జనాభా ప్రాతిపదికన మాత్రమే స్థానాల సంఖ్యను పెంచితే దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుందనే ఆందోళనలు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం మూడు స్పష్టమైన డిమాండ్లను సభ ముందుకు తెచ్చి ఏకగ్రీవంగా ఆమోదింపజేసింది.తీర్మానంలో పొందుపరిచిన ప్రధాన ప్రతిపాదనల ప్రకారం? ప్రస్తుతం అమల్లో ఉన్న 1971 జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల కేటాయింపు నిష్పత్తిని యథాతథంగా కొనసాగించాలి. ఒకవేళ అనివార్య కారణాల వల్ల స్థానాల సంఖ్యను పెంచాల్సి వస్తే, ఆ పెంపును కూడా 1971 నాటి జనాభా నిష్పత్తి ప్రకారమే చేపట్టాలి. జనాభా నియంత్రణ , సామాజిక-ఆర్థిక అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు తమిళనాడుతో పాటు ఇతర దక్షిణ భారత రాష్ట్రాలను శిక్షించేలా పార్లమెంటరీ స్థానాల సంఖ్యను తగ్గించకూడదనేది మరో కీలక డిమాండ్.అంటే, మూడింటిలో ఏ డిమాండ్ చూసినా.. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య శాతాన్ని భవిష్యత్తు పునర్విభజనలోనూ ఖచ్చితంగా కాపాడాలనేదే తమిళనాడు ప్రభుత్వ స్పష్టమైన వైఖరి. ప్రస్తుతం ఉన్న స్థానాల నిష్పత్తిని యథాతథంగా కొనసాగించడం లేదా లోక్‌సభ స్థానాలు పెరిగినా.. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆయా రాష్ట్రాలకు ఎంత శాతంలో ప్రాతినిధ్యం ఉందో అదే శాతాన్ని కొనసాగించేలా పెంపు నిర్ణయించాలని స్పష్టం చేస్తోంది.కేంద్ర ప్రభుత్వం కూడా భవిష్యత్తులో స్థానాల పెంపు ఏ విధంగా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా సమతుల్యత పాటిస్తామని చెబుతోంది. అందుకే ఈ తీర్మానం ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే డెలిమిటేషన్ ప్రక్రియలో జనాభా నియంత్రణ సాధించిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగబద్ధమైన హామీలు, రక్షణలు కల్పించాలని తమిళనాడు అసెంబ్లీ ద్వారా కేంద్రానికి గట్టి సందేశం పంపారు

## కేరళ రాష్ట్రం పేరును "కేరళం"గా మార్చడానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది

**భాష, సంస్కృతి, చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా రాష్ట్రం పేరు మార్పు: ఎంపీ వద్దిరాజు**



కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు బీఆర్ఎస్ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు.కేరళ రాష్ట్రం పేరు మార్పు బిల్లు?2026పై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు.మలయాళం మాట్లాడే ప్రజల భాషా, సాంస్కృతిక, చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా 'కేరళం' అనే పేరును అధికారికంగా గుర్తించాలనే ప్రతిపాదన అభినందనీయమని రవిచంద్ర అన్నారు. కేరళ శాసనసభ ఆమోదించిన తీర్మానం నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 3కు అనుగుణంగా మొదటి షెడ్యూల్‌లో మార్పు చేసేందుకు ఈ బిల్లు తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్రాల పేర్లు కేవలం భౌగోళిక గుర్తింపులు మాత్రమే కాదని,అవి ఆయా ప్రాంతాల వారసత్వం, భాష, సంస్కృతి, ప్రజల సామూహిక గుర్తింపును ప్రతిబింబిస్తాయన్నారు. రాష్ట్రాల ఆకాంక్షలను గౌరవించడం అంటే భారత సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమేనని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కేరళతో తనకున్న అనుబంధాన్ని కూడా రవిచంద్ర సభలో ప్రస్తావించారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయాన్ని తెలంగాణతో పాటు తమిళనాడు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు సందర్శిస్తారని తెలిపారు. భక్తులు 41 రోజుల పాటు దీక్ష తీసుకుని శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేరళలోని శ్రీఅనంత పద్మనాభ స్వామి గురువాయూర్ ఆలయాలు వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు అలప్పుజ, మున్నార్ వంటి పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. కేరళ ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, పర్యాటకం, సంస్కృతి వంటి రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.తెలంగాణలో కూడా కేరళకు చెందిన అనేక మంది ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేరళకు చెందిన నర్సులు వైద్యారోగ్య రంగంలో విశ్వసనీయమైన సేవలందిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేరళ సంప్రదాయ సంగీతం, కళలు, వాద్య పరికరాలకు కూడా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కేరళ కళాకారులు, సంగీత సంప్రదాయాల ప్రభావం కనిపిస్తోందని పేర్కొన్నారు.భాష, సంస్కృతి, చరిత్రకు అనుగుణంగా రాష్ట్రాల పేర్లను గౌరవించడం దేశ సమైక్యతకు విఘాతం కాదని, భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలపరుస్తుందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు బీఆర్ఎస్ తరఫున మద్దతిస్తూ,ఈ చారిత్రక సందర్భంలో ఎంపీ వద్దిరాజు ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# బిజినెస్

## నూతన చైర్మన్ కోసం టాటా ట్రస్ట్ ప్రయత్నాలు




**ముంబై, ఆగస్టు 13 :** టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేయడంతో ఈ స్థానంలో నూతన వ్యక్తి కోసం టాటా ట్రస్ట్ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. చంద్రశేఖరన్ పునర్నియామకానికి తన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించకూడదన్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్టు సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ పేర్కొంది. ఆయన సారథ్యంలో టాటా గ్రూపునకు చెందిన అన్ని సంస్థలు రాణించాయని ఒక ప్రకటనలో వెల్లడించింది.


## మిధానీకి జీఈ ఏరోస్పేస్ ఎస్400



**మలక్‌పేట, ఆగస్టు 13 :** ప్రభుత్వరంగ సంస్థ మిధానీ మరో ఘనత సాధించింది. విస్తృత శ్రేణి రసాయన, యాంత్రిక, లోహ శాస్త్ర పరీక్షల కోజం జీఈ ఏరోస్పేస్ నుంచి స్వతంత్ర, అంతర్జాతీయ లోహ పదార్థ ప్రయోగశాల(ఎస్400) ఆమోదాన్ని పొందిన దేశంలో తొలి సంస్థ మిధానీ నిలిచిందని కంపెనీ ఫైనాన్స్ డైరెక్టర్ కే మధుబాల తెలిపారు. లోహ పదార్థాల పరీక్ష, అర్హతలో నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ప్రపంచ ప్రమాణాల పట్ల మా అచంచలమైన నిబద్ధతను ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు ప్రతిబింబిస్తున్నదన్నారు. ఈ విజయం ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు విశ్వసనీయ భాగస్వామిగా మిధానీ స్థానాన్ని మరింత బలపర్చనున్నదన్నారు. అధునాతన పదార్థాల రంగంలో ఆత్మనిర్భరత దిశగా మరో ముందడుగుగా ఇది నిలువనున్నదని చెప్పారు. మాపై విశ్వాసం ఉంచి, సహకరించిన జీఈ ఏరోస్పేస్‌కు మిధానీ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె అన్నారు. అంకితభావంతో పనిచేసి ఈ విజయాన్ని సాధ్యం చేసిన మా బృంద సభ్యుల నైపుణ్యం, నిబద్ధతకు అభినందనలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఈ ఏరోస్పేస్ ప్రతినిధి చంద్రశేఖర్ యవర్నసాగర్ జవాలే, మిధానీ ప్రొడక్షన్, మార్కెటింగ్ డైరెక్టర్ పీ బాబు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వాణిజ్యలోటు కలవరం

### జూలై నెలలో 31.98 బిలియన్ డాలర్లు
### ఆరు నెలల గరిష్ఠానికి చేరుకున్న లోటు




**న్యూఢిల్లీ :** దేశీయ ఎగుమతులు భారీగా పుంజుకుంటున్నాయి. గత నెలలో 44.24 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. కిందటేడాది ఇదే నెలలో అయిన ఎగుమతులతో పోలిస్తే 19.6 శాతం చొప్పున పెరిగాయి. ఇదే సమయంలో భారత్ 76.22 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 17.52 శాతం అధికమయ్యాయి. దీంతో వాణిజ్యలోటు (ఎగుమతులు-దిగుమతుల మధ్య వ్యత్యాసం) ఆరు నెలల గరిష్ఠ స్థాయిని తాకింది. గత నెలలో వాణిజ్యలోటు 31.98 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్టు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. పెట్రోలియం ఉత్పత్తులు అధికంగా దిగుమతి చేసుకోవడం వల్లనే వాణిజ్యలోటు పెరిగిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఒక జూలై నెలలోనే 18.31 బిలియన్ డాలర్ల విలువైన క్రూడాయిల్‌ను భారత్ దిగుమతి చేసుకున్నది. కిందటేడాదితో పోలిస్తే ఇది 17.64 శాతం అధికం.

**పసిడి దిగుమతులు**

అతి విలువైన లోహాల దిగుమతులను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచడంతో వీటి దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. గత నెలలో పసిడి దిగుమతులు కేవలం 4.77 శాతం పెరిగి 4.16 బిలియన్ డాలర్లకు చేరుకోగా, వెండి దిగుమతులు 66 శాతం తగ్గి 171.68 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మే 13 నుంచి అమల్లోకి వచ్చేలా ఈ రెండు లోహాలపై సుంకాన్ని 6 శాతం నుంచి 15 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై వరకు గోల్డ్ దిగుమతులు 32.41 శాతం ఎగబాకి 15.17 బిలియన్ డాలర్లకు చేరుకోగా, వెండి దిగుమతులు 50.81 శాతం తగ్గి 718.42 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. దేశంలోకి వస్తున్న బంగారంలో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి అవుతున్నదని, అలాగే యూఏఈ నుంచి 16 శాతం, దక్షిణాఫ్రికా నుంచి 10 శాతం చొప్పున వస్తున్నది. జూలై నెలలో స్విట్జర్లాండ్ నుంచి 2 బిలియన్ డాలర్ల విలువైన పసిడి దిగుమతి అయింది. చైనా తర్వాత అత్యధికంగా బంగారం వినియోగిస్తున్న భారత్‌లో ఆభరణాలకు ఎనలేని డిమాండ్ ఉన్నది.

**పశ్చిమాసియా దేశాలకు ఎగుమతుల్లో వృద్ధి**

పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం చూపలేదు. గత నెలలో పశ్చిమాసియా దేశాలకు భారత్ నుంచి 5.7 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. కిందటేడాది ఇదే నెలలో అయిన ఎగుమతులతో పోలిస్తే ఇది 8.62 శాతం అధికం. ప్రధానంగా పెట్రోలియం, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 67 శాతం అధికమయ్యాయని రాజేశ్ అగర్వాల్ తెలిపారు. యూఏఈకి 10 శాతం పెరుగగా, సౌదీ అరేబియాకు 2.73 శాతం తగ్గాయి.

**క్రూడాయిల్ ధరలు పెరుగడం వల్లనే..**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. గత నెలలో బ్యారెల్ క్రూడాయిల్ ధరలు 72 డాలర్ల నుంచి 95 డాలర్లకు చేరుకోవడంతో భారత్ అధికంగా చెల్లించాల్సి వచ్చింది. దీంతో వాణిజ్యలోటు ఆరు నెలల గరిష్ఠ స్థాయికి చేరుకోవడానికి యుద్ధమే కారణమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మొత్తం దిగుమతుల్లో క్రూడాయిల్ వాటా 24 శాతంగా ఉండటం ఇందుకు కారణం. ఇదే సమయంలో ఎగుమతులు కూడా భారీగా పుంజుకున్నాయి. జూన్ 2022 తర్వాత ఒక నెలలో ఇంతటి స్థాయిలో ఎగుమతులు జరుగడం ఇదే తొలిసారి కావడం విశేషం. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలల్లో ఎగుమతులు 17 శాతం ఎగబాకి 173.78 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 19 శాతం అధికమై 292.38 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇదే సమయంలో వాణిజ్యలోటు 118.60 బిలియన్ డాలర్లు. ముడి పత్తి, పప్పుదినుసులు, ఎరువులు, బొగ్గు, కోక్, కెమికల్స్, ప్రాజెక్ట్ గూడ్స్, గోల్డ్, ఎలక్ట్రానిక్ వస్తువులను భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకున్నది. ఈ సందర్భంగా వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ మాట్లాడుతూ..పెట్రోలియం ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్, సముద్రపు ఉత్పత్తుల

## ఇండిగో ఇండిపెండెన్స్ డే ఆఫర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 :** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను తీసుకొచ్చింది. ఈ ఆఫర్ల కింద విమాన టికెట్లపై 20 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నది. ఈ నెల 16 లోపు దేశీయ, అంతర్జాతీయ రూట్లలో బుకింగ్ చేసుకున్న విమాన టికెట్ల బేస్ ధరపై మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని పేర్కొంది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు ఈ నెల 16 నుంచి అక్టోబర్ 31 లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చునని తెలిపింది. కస్టమర్ తన ప్రయాణానికి మూడు రోజుల ముందు 'ఇండిగో80' ప్రోమో కోడ్‌తో బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని వెల్లడించింది. ఈ ఆఫర్‌ను కంపెనీ వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్, ఎంపిక చేసిన ట్రావెల్ పార్ట్‌నర్లలో బుకింగ్ చేసుకోవచ్చును.




# బ్రెజిల్ మ్యాచ్ కోసం..
# ఫిఫా ఆసియన్ కప్ నుంచి తప్పుకున్న భారత్

**ఢిల్లీ :** ఈ ఏడాది అక్టోబర్‌లో బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టుతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేందుకు వేయి కండ్లతో ఎదురుచూస్తున్న భారత్.. అరంగేట్ర ఫిఫా ఆసియన్ (అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఈస్ట్ ఆసియన్ నేషన్స్) కప్ నుంచి వైదొలిగింది. దక్షిణాసియా దేశాల కోసం ఫిఫా తీసుకొచ్చిన ఈ టోర్నీలో ఆడేందుకు తొలుత ఆమోదం తెలిపిన భారత్.. తర్వాత బ్రెజిల్ మ్యాచ్‌తో షెడ్యూల్ క్లాష్ కారణంగా తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. ఫిఫా ఆసియన్ కప్ సెప్టెంబర్ 21న మొదలై అక్టోబర్ 4తో ముగియనుండగా భారత్, బ్రెజిల్ మ్యాచ్ అక్టోబర్ 3న జరగాల్సి ఉంది. టోర్నీ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఏఐఎఫ్ఎఫ్ జనరల్ సెక్రటరీ ఎం. సత్యనారాయణ స్పందిస్తూ.. 'అవును. మేం ఆసియన్ కప్ నుంచి వైదొలిగాం.




షెడ్యూలే ఇందుకు ప్రధాన కారణం. ఏకకాలంలో రెండు మ్యాచ్‌లను ఆడటం కష్టం. ఆసియన్ కప్ ఫైనల్ అక్టోబర్ 4న జరుగుతుంది. కానీ మాకు బ్రెజిల్‌తో అక్టోబర్ 3న మ్యాచ్ ఉంది. బ్రెజిల్‌తో పోరు మాకు అతిపెద్ద అవకాశం. ఆసియన్ కప్‌లో ఉన్న దేశాలతో (సింగపూర్, మలేషియా, ఇండోనేషియా) మేం గతంలో చాలా మ్యాచ్‌లు ఆడాం. భవిష్యత్‌లోనూ ఆడతాం. కానీ బ్రెజిల్‌తో మ్యాచ్ ఆడే అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. ప్రపంచంలో ఐదో ర్యాంకులో ఉన్న బ్రెజిల్.. 138వ ర్యాంకు కల్గిన మాతో ఆడేందుకు వస్తుండటం మాకు అతిపెద్ద విషయం. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ అవకాశాన్ని మేం కోల్పోదలుచుకోలేదు' అని తెలిపాడు.

## ముప్పంతా ఆ ఇద్దరితోనే..
## ప్రభాత్, మెండిస్‌తో భారత్‌కు తిప్పలు

**ఈ స్పిన్ ద్వయానికి గాలెలో తిరుగులేని రికార్డు**

**గాలె :** ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తు రేసులో నిలవాలంటే ఇకనుంచి ప్రతి మ్యాచ్ కీలకమైన నేపథ్యంలో రెండు టెస్టులు ఆడేందుకు శ్రీలంక పర్యటనకు వెళ్లిన భారత జట్టు శనివారం నుంచి ఆతిథ్య జట్టుతో స్పిన్ సమరానికి సిద్ధమవుతున్నది. టీమిండియాతో పోలిస్తే పేపర్‌పై లంక జట్టు బలహీనంగా కనిపిస్తున్నప్పటికీ సొంతగడ్డపై లంకేయులు సింహాల్లా గర్జించగలరు. ఏండ్లుగా తమ అమ్ములపొదిలో దాగిన స్పిన్ అస్త్రంతోనే గిల్ సేనను బోల్తా కొట్టించేందుకు ఆ జట్టు ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా పర్యాటక జట్టుకు లంక స్పిన్ ద్వయం ప్రభాత్ జయసూర్య, రమేశ్ మెండిస్ నుంచి ముప్పు పొంచి ఉంది. మొదటి టెస్టుకు ఆతిథ్యమివ్వనున్న గాలెలో ఈ ఇద్దరికీ తిరుగులేని రికార్డు ఉంది. ప్రత్యర్థి ఎంత మేటి బ్యాటర్ అయినా గాలెలో వీరి ఉచ్చులో చిక్కుకుని బయటపడటం అంత సులభమేమీ కాదన్నది గణాంకాలు చెబుతున్న కఠిన వాస్తవం.

**కింగ్స్ ఆఫ్ గాలె..**

క్రికెట్‌లో కొంతమంది ఆటగాళ్లకు ఎంతో ఇష్టమైన, తాము అత్యుత్తమ ప్రదర్శన నమోదుచేసే స్టేడియాలు కొన్ని ఉంటాయి. మిగతా వేదికల కంటే అక్కడ వారు మరింత మెరుగ్గా రాణించగలరు. సచిన్‌కు వాంఖెడే, కోహ్లీకి అడిలైడ్ (ఆస్ట్రేలియా), దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్‌కు కొలంబో మాదిరిగా ప్రస్తుత లంక జట్టులో ఉన్న జయసూర్య, మెండిస్‌కు గాలె వెరీ వెరీ స్పెషల్. ఈ ఇద్దరూ కలిసి ఇక్కడ 23 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 145 వికెట్లు పడగొట్టారంటే అక్కడ వీరి ఆధిపత్యం ఏ రేంజ్‌లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. లెఫ్టార్మ్ స్పిన్నర్ జయసూర్య 11 టెస్టుల్లోనే 81 వికెట్లు తీస్తే ఆఫ్ స్పిన్నర్ మెండిస్ 12 మ్యాచుల్లో 64 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఇద్దరినీ నిలువరించడం భారత బ్యాటర్లకు శక్తికి మించిన పనే. గాలి అధికంగా వీచే గాలెలో దానిని సద్వినియోగం చేసుకుని




ఫ్లైటెడ్ డెలివరీలతో బ్యాటర్లను బుట్టలో వేసుకోవడంలో ప్రభాత్ సిద్ధహస్తుడు. జట్టు సహచరులు 'కింగ్ ఆఫ్ గాలె'గా పిలుచుకునే అతడి స్పిన్ తంత్రాన్ని ఛేదించి పరుగులు రాబట్టాలంటే గిల్ అండ్ కో. చెమటోడ్చాల్సిందే.

**ఆ మచ్చను తుడిచేస్తారా?**

ఒకప్పుడు భారత బ్యాటర్లు స్పిన్ ఆడటంలో ఆరితేరినవారు. స్వదేశంలో స్పిన్‌తోనే ప్రత్యర్థిని దెబ్బకొట్టి ఆ తర్వాత అపోజిషన్ బౌలర్ల (ముఖ్యంగా స్పిన్నర్ల)ను చీల్చిచెండాడటంలో టీమిండియాకు ఘనమైన రికార్డు ఉండేది. షేన్ వార్న్, మురళీధరన్ వంటి దిగ్గజ స్పిన్నర్లను ద్రావిడ్, సచిన్, లక్ష్మణ్, సెహ్వాగ్ వంటి బ్యాటర్లు నిలువరించి సెంచరీల మీద సెంచరీలు కొట్టారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నం. సొంతగడ్డపై 2024లో న్యూజిలాండ్ కొట్టిన చావుదెబ్బ నుంచి తేరుకోకముందే నిరుడు దక్షిణాఫ్రికా సైతం భారత్‌ను వైట్‌వాష్ చేయడం జట్టుకు కోలుకోలేని దెబ్బ. కివీస్ లెఫ్టార్మ్ స్పిన్నర్లు అజాజ్ పటేల్, మిచెల్ శాంట్నర్ నాటి రోహిత్ సేనకు చుక్కలు చూపిస్తే 2025లో సౌతాఫ్రికా ఆఫ్ స్పిన్నర్ సిమోన్ హార్మర్ దెబ్బకు ఆకాశంలో విహరించిన టీమిండియాను అమాంతం నేలకు దించాడు. ఇక ఇప్పుడు ప్రభాత్ కూడా లెఫ్మార్మ్ స్పిన్నరే. భారత బ్యాటర్ల బలహీనతే అతడి బలం. అతడికి తోడు రమేశ్ కూడా మరో ఎండ్‌లో దాడి చేయనుండటంతో రెండువైపులా భారత్‌కు ముప్పు తప్పదు. ప్రస్తుతం ఉన్న జట్టులో కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాకు తప్ప మిగిలిన బ్యాటర్లను ఇక్కడ ఆడిన అనుభవం లేకపోవడం భారత్‌కు ప్రతికూలాంశం. కానీ ఈ స్పిన్ ద్వయం నుంచి ఎదురయ్యే ముప్పును దాటితేనే సిరీస్‌లో భారత విజయావకాశాలు మెరుగుపడతాయి. మరి గిల్ సేన ఏం చేస్తుందనేది ఆసక్తికరం.

# స్పోర్ట్స్

## కంగారూలకు ఝులక్..
## తొలి ఇన్నింగ్స్‌లో 198 ఆలౌట్

**హసన్‌కు ఆరు వికెట్లు**



**డార్విన్ :** 'ఈ టెస్టు మూడు రోజుల్లోనే ముగుస్తుందా? లేక ఐదు రోజులు సాగుతుందా?' ఆస్ట్రేలియాలో టెస్టు మ్యాచ్ ఆడేందుకు వచ్చిన బంగ్లాదేశ్ సారథి నజ్ముల్ హోసేన్‌కు ఫస్ట్ టెస్టు ప్రారంభానికి ముందు విలేకరుల నుంచి ఎదురైన ప్రశ్న ఇది. కట్ చేస్తే.. డార్విన్ వేదికగా గురువారం ఆరంభమైన ఫస్ట్ టెస్టులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాకు బంగ్లా పేసర్లు ఊహించని షాకిచ్చారు. పిచ్‌పై ఉన్న పచ్చిక, స్థానిక వాతావరణ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బంతితో చెలరేగి కంగారూలను 198 రన్స్‌కే కుప్పకూల్చారు. యువ పేసర్ హసన్ మహ్మూద్ (6/55) కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన నమోదుచేయగా ఎబాదత్ (2/39), టస్కిన్ అహ్మద్ (2/55) తలా రెండు వికెట్లు పడగొట్టారు. స్టీవ్ స్మిత్ (109 బంతుల్లో 71) టాప్ స్కోరర్. ఆసీస్ టాపార్డర్‌లో ట్రావిస్ హెడ్ (22), వెదరాల్డ్ (23), కామెరూన్ గ్రీన్ (13), మార్నస్ లబూషేన్ (1) బంగ్లా పేసర్ల ధాటికి తేలిపోయారు. లంచ్ విరామానికే 74/4తో నిలిచిన ఆతిథ్య జట్టును స్మిత్, క్యారీ (19) నిలబెట్టే యత్నం చేశారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 56 రన్స్ జోడించి ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించే పనిలో ఉండగా ఎబాదత్.. క్యారీని పెవిలియన్‌కు పంపి కంగారూలకు కళ్లెం వేశాడు. ఆ తర్వాత వచ్చిన లోయరార్డర్ కూడా చేతులెత్తేసింది. కాగా బంగ్లాదేశ్‌తో టెస్టుల్లో ఆస్ట్రేలియాకు ఇదే అత్యల్ప స్కోరు. గతంలో మీర్పూర్ (2017లో) టెస్టులో 217 రన్స్ చేయడమే ఇప్పటిదాకా అత్యల్పం. ఆసీస్‌ను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసిన బంగ్లా.. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చి నిలకడగా ఆడుతున్నది. ఆసీస్ బ్యాటర్లు విఫలమైన పిచ్‌పై తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు ఒక వికెట్ నష్టానికి 96 రన్స్ చేసింది. తాంజిద్ (32 బ్యాటింగ్ ), మోమినుల్ (35 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.




# బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫైట్

**ఇండిపెండెన్స్ డే కానుకగా ఒకే రోజు థియేటర్లలోకి ఏడు చిత్రాలు!**

ఇండిపెండెన్స్ డే లాంగ్ వీకెండ్ సెంటిమెంట్‌ను క్యాష్ చేసుకునేందుకు టాలీవుడ్‌లో ఎన్నడూ లేని విధంగా భారీ పోటీ నెలకొంది. బాక్సాఫీస్ రేసులో నిలిచేందుకు పెద్ద సినిమాల నుంచి చిన్న చిత్రాల వరకు ఏకంగా 7 సినిమాలు ఒకే రోజు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఒకే తేదీని టార్గెట్ చేస్తూ ఇన్ని సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కేటాయింపు, అడ్వాన్స్ బుకింగ్స్ మరియు కలెక్షన్ల పరంగా తీవ్రమైన పోటీ తలెత్తింది. ఇక ఇందులో తెలుగులోనే 5 సినిమాలు రాబోతుండగా హిందీ నుంచి రెండు సినిమాలు విడుదల కాబోతున్నాయి.

**విశ్వనాథ్ అండ్ సన్స్ :** తమిళ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం విశ్వనాథ్ అండ్ సన్స్. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మమిత బైజు కథనాయికగా నటిస్తుండగా రాధిక శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ చిత్రంపై అటు తమిళంతో పాటు ఇటు తెలుగులో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే కరుప్పు సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న సూర్య ఈ సినిమాతో మరో హిట్టు కొడతాడని అభిమానులు అంచనాలు వేస్తున్నారు.

**అగధ :** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో రాబోతున్న చిత్రం ఇది. మిస్టిక్ హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ అంటూ రాబోతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ సినిమాపై కూడా టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

**మకుటం :** కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ తొలిసారిగా మెగాఫోన్ పట్టి తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'మకుటం'. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై 99వ ప్రాజెక్ట్‌గా ఇది వస్తోంది. ఇందులో విశాల్ భిన్నమైన మూడు పాత్రల్లో విశ్వరూపం చూపించనున్నారు. విశాల్, అంజలి కాంబినేషన్‌కు ఉండే క్రేజ్ ఈ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

**పల్లాబురుసు :** గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో సాగే ఒక సరికొత్త ఫ్యామిలీ కామెడీ-డ్రామా చిత్రం ఇది. సాధారణమైన ఒక వృద్ధ తండ్రి తన కొడుకుపై పోలీస్ స్టేషన్‌లో చిన్న కారణం (టూత్‌బ్రష్ కొనివ్వలేదని) నిమిత్తం కంప్లైంట్ ఇవ్వడం వంటి విభిన్నమైన పాయింట్‌తో ఈ కథ నడుస్తుంది. తండ్రీకొడుకుల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాలు, అహం, మారుతున్న సామాజిక విలువలను కళ్లకు కట్టేలా ఈ చిత్రాన్ని దర్శకుడు ఎమోషనల్ అండ్ ఎంటర్‌టైనింగ్ వేలో తెరకెక్కించారు. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్ యాద్మ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించాడు. అన్నపూర్ణ స్టూడియోస్ ఓ ఎపిక్ స్టూడియోస్ నిర్మించాయి.

హుషార్ పిట్టలు : వాసవి గణేషన్, అన్ష్, సునితా మనోహర్, అంజి వల్లుమన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు భిక్షు దర్శకత్వం వహించాడు. పూర్తిగా యూత్‌ఫుల్, లవ్ మరియు ఫ్రెండ్‌షిప్ ఎంటర్‌టైనర్ జోనర్‌లో రూపొందిన చిత్రం ఇది. నేటి యువత ఆలోచనలు, వారి జీవితంలోని సరదా క్షణాలు, ప్రేమ మరియు అనుబంధాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. బాక్సాఫీస్ వద్ద కాలేజ్ గోయర్స్ మరియు యూత్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ ఈ సినిమా రూపొందింది.

**ఆవారాపన్ 2 :** ఇమ్రాన్ హష్మీ, దిశా పటాని, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సంచలన విజయం సాధించిన 'ఆవారాపన్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న క్రేజీ యాక్షన్ ఎమోషనల్ డ్రామా ఇది. 'శివమ్' పాత్ర మరోసారి క్రైమ్ ప్రపంచంలోకి అడుగుపెట్టి, ప్రేమ, ప్రతీకారం, త్యాగం మరియు విముక్తి కోసం సాగించే అన్?షణ దీని ప్రధాన కథాంశం.






# మహాదేవిగా మారడానికి చాలా కష్టపడ్డాను

'ఇందులో నా పాత్ర పేరు మహాదేవి. దేవుని అనుగ్రహంతో పుట్టే పాత్ర అది. నా ప్రిన్సిపల్స్ పక్కన పెట్టి మహాదేవిగా మారడానికి చాలా కష్టపడ్డాను. బుద్ధిజం పుస్తకాల్ని చదివాను' అన్నారు నటి కామాక్షి భాస్కర్ల. ఆమె ప్రధానపాత్ర పోషించిన చిత్రం 'అగధ'. శ్రవణ్‌రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్ కీలక పాత్రధారులు. ఎమ్మెస్ రాజు దర్శకుడు. ఈ నెల 14న విడుదల కానున్నది. గురువారం హైదరాబాద్‌లో కామాక్షి భాస్కర్ల విలేకరులతో ముచ్చటించింది. 'ఎమ్మెస్ రాజుగారి సినిమా అనగానే కథ కూడా వినకుండా ఓకే చెప్పాను. కానీ ఎమ్మెస్ రాజుగారు కూర్చోబెట్టి కథ చెప్పి, నాపాత్రను వివరించారు. నిజంగా కథ, నా పాత్ర మనస్ఫూర్తిగా నచ్చాయి. ఇది కేవలం హారర్ థ్రిల్లర్ మాత్రమే కాదు. డివైన్ మూమెంట్స్ కూడా ఇందులో బలంగా ఉంటాయి. టెక్నికల్‌గా కూడా సినిమా అద్భుతంగా ఉంటుంది' అని తెలిపింది కామాక్షి భాస్కర్ల.

# యువతలో మార్పు తెస్తుంది



అన్ష్, వాసవి గణేషన్ జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషార్ పిట్టలు'. భిక్షు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రుద్రకాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించారు. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది ప్రీమియర్‌షోస్‌కి కూడా మంచి రెస్పాన్స్ వస్తున్నది. వినోదంతో పాటు హృదయాన్ని కదిలించే భావోద్వేగాలున్న కథ ఇది. చరణ్ అర్జున్ మ్యూజిక్ ప్రత్యేకాకర్షణగా నిలుస్తుంది' అన్నారు. నేటి యువతకు చక్కటి సందేశాన్ని అందించే చిత్రమిదని, హిట్ పక్కా అని హీరో అన్ష్ నమ్మకం వ్యక్తం చేశారు. ఒక జనరేషన్‌లో మార్పుతెచ్చే సినిమా ఇదని కథానాయిక వాసని గణేషన్ చెప్పింది. ఈ చిత్రానికి కెమెరా: రుద్రసాయి, సంగీతం: చరణ్‌అర్జున్, దర్శకత్వం: భిక్షు.

# విషపూరిత బంధాన్ని తెంచుకున్నా

వ్యక్తిగత విషయాలను ఎక్కువశాతం చాలామంది గోప్యంగానే ఉంచుతారు. బహిర్గతం చేసుకోరు. కానీ అందుకు భిన్నమైన వ్యక్తిత్వం నటి అనుపమ పరమేశ్వరన్‌ది. తన అనుభవాలు ఇతరులకు హెచ్చరికలా ఉండాలనే ఉద్దేశ్యంతో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నిర్మొహమాటంగా మనసును ఆవిష్కరించారామె. 'ప్రేమ పేరుతో ఓ వ్యక్తి కొన్నేళ్ల క్రితం నా జీవితంలోకి వచ్చాడు. పరిచయమైన మూడు నెలలకే నిశ్చితార్థం, వివాహం అంటూ బలవంతపెట్టడం మొదలుపెట్టాడు. ఆ తొందరపాటులో ప్రేమకంటే నన్ను నియంత్రించాలనే ఆత్రమే ఎక్కువ కనిపించేది. నేను ధరించే దుస్తులు, సోషల్ మీడియాలో నేను పెట్టే పోస్టులు, చివరికి నేను ఎంచుకునే సినిమాల విషయంలో కూడా ఆంక్షలు విధించడం మొదలుపెట్టాడు. అసలు నటనకే నన్ను దూరం చేయాలని చూశాడు. దాంతో స్వేచ్ఛకు దూరమై మానసికంగా నలిగిపోయాను. కేరవాన్‌లో ఒంటరిగా కూర్చొని ఏడ్చేదాన్ని. ఒక్కోసారి అతని ప్రవర్తన భయం కలిగించేది. ఈ ఆందోళన వల్ల బరువు తగ్గిపోయాను. నా కెరీర్‌లోనే అతి పెద్ద విజయమైన 'డ్రాగన్' సినిమా ప్రమోషన్స్‌కి నేను హాజరు కాకపోవడానికి కారణం కూడా అతనే. అందుకే ఆ విషపూరిత బంధాన్ని అతికష్టం మీద తెంచుకున్నా. ప్రస్తుతం ఆ మానసిక గాయం నుంచి కోలుకునే పనిలో ఉన్నా' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది అనుపమ. అయితే ఆ వ్యక్తి ఎవరో మాత్రం ఆమె వెల్లడించలేదు. అగ్రహీరో విక్రమ్ తనయుడు ధృవ్‌తో ఆమె కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నట్టు వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఈ ఇంటర్వ్యూలో అనుపమ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967